


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 3, మే 2023 | 16 పేజీలు


# అకాల వర్షాలకు అపార నష్టం

జగిత్యాల బ్యూరో్‌ప్రభాతవార్త : ఎండనకా వాననకా, అరుగాలం శ్రమిస్తున్న రైతాంగానికి అకాల వడగాల్పులు, వర్షాలతో ఈ యాసంగి పంట నేల రాలడంతో పెట్టిన పెట్టుబడి పోయిందని కన్నీటి పర్యాంతం అవుతున్నారు.అంతే కాకుండా వరిధాన్యం విక్రయాలకై ధాన్యం కేంద్రాలకు తీసుకురాగా ధాన్యం కేంద్రాలు కొనుగోళ్లు ఆలస్యం కావడంతో వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు తడిసి ముద్దయి మొలకలు రావడంతో రైతులు లబోదిబో మంటున్నారు. అంతే కాకుండా సంవత్సర కాలం పండించిన మామిడి పంట ఈ వడగళ్ల వానకు నేల రాలడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు క్రొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేశారు.

ఈ యాసంగిలో వడగళ్ల వానతో రైతాంగానికి తీవ్ర నష్టం

వరి, నువ్వులు, మొక్కజొన్న 27,072 ఎకరాలలో పంట నష్టం

పంట నష్టపోయిన రైతులు 21,813 మంది

మామిడి పంట 32,722 ఎకరాలలో నష్టం

నష్టపోయిన రైతులు 10,631 మంది

కొనుగోలు కేంద్రాలలో తడిసి మొలకెత్తుతున్న వరిధాన్యం

ప్రభుత్వం పంటనష్ట పరిహారం అందజేయాలని వేడుకోలు



2లో..



## రైతులు రంది పెట్టుకోవద్దు.. ధైర్యంగా ఉండండి

సిఎం కేసీఆర్ అండగా ఉంటారు.. కడుపులో పెట్టుకుని కాపాడుకుంటారు

నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల పరిహారం

వడగండ్ల వానకు జిల్లాలో 19 వేల ఎకరాలకు పంట నష్టం

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్

2లో..

## అన్ని వర్గాలకు చేయూతనివ్వడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం



2లో...

వందల కోట్లతో మౌళిక సదుపాయాలు

కోట్ల రూపాయలతో గల్లీ గల్లీకి బ్రహ్మాండమైన రోడ్లు

రూ.2.27కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ప్రభాతవార్త : మంగళవారం కరీంనగర్ పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు.

## మాత శిశు కేంద్రంలో శిశువు అనుమానాస్పద మృతి





2లో...

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన ఒక గర్భిణి కరీంనగర్‌లోని మాత శిశు కేంద్రానికి ప్రసవానికి వెళ్లగా బాబుకు జన్మనివ్వగా ఆ బాబు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు.

విరిగిన చెయ్యి, గాయాలు

వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణమా..?

న్యాయం చేయాలంటూ ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన













# అకాల వర్షాలకు అపార నష్టం

మొదటి పేజి తురువాయి..

జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేశారు. కాగా ఈ యాసంగిలో వరి పంట అగ్గితెగులు, మొగిపురుగు, మెడవిరుపు తదితర రోగాలు రావడంతో రైతులు అనేక రకాల మందులు పిచికారి చేసి కొంత మేరకు వరి పంట పండిచుకున్నారు. ఈ వడగళ్ల వర్షాలతో 24,146 ఎకరాలలో వరి పంటకు నష్టం జరిగింది.అలాగే జిల్లాలో ప్రధాన పంట వరి కాగా, రెండవ పంట మొక్కజొన్న పంటను రైతులు ఎక్కువగా సాగు చేస్తుంటారు.ఈ సంవత్సరం జగిత్యాల జిల్లాలో సుమారు 40 వేల ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేసినారు. ఈ వర్షకాలం వరి సాగు చేసిన అనంతరం రైతులు ఎక్కువ మంది యాసంగి మళ్లీ వరి పంట వేయక మొక్కజొన్న పంటను సాగు 255.6 ఎకరాలలో పంటనష్టం జరిగింది.అలాగే జిల్లాలో 15 నుండి 20 వేల ఎకరాలలో ఎక్కువ మంది మంది రైతులు నువ్వు పంట సాగు చేసినారు. రైతులు నువ్వు పంటను ఫిబ్రవరి 5 నుండి 15వ తేది మద్యన నువ్వు విత్తనాలు విత్తుతారు. కాగా క్వింటాలుకు 10 వేల పైననే ధర ఉండడంతో రైతులు నువ్వు పంట వేసినప్పటికి అకాల వర్షాలతో 2566.5 ఎకరాలలతో నువ్వు పంట నేల రాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో మామిడి పంట 35 వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. గతంలో వాతవరణ పరిస్థితుల కారణంగా, మంగు రావడంతో మామిడి పూత, కాత రాలగా కొంత మామిడి కాత నిలిచింది.కొద్దిగా వచ్చిన కాత ఈ వడగళ్ల వాన వర్షాలతో 10621 మంది రైతులకు సంబందించిన 32722.4 ఎకరాలలో మామిడి పంట నేల రాలింది. కాగా ఈ యాసంగిలో వడగళ్ల వానలు, గాలి దుమారాలతో జిల్లాలో మెడిపల్లి మండలంలో వరి 1511, నువ్వులు 87, మామిడి 3765, 328 ఎకరాలలో , మల్యాల వరి 2869, నవ్వులు 22, మామిడి 4127.5, మెట్‌పల్లి వరి 183, నువ్వులు 266, రాగులు 50, మామిడి 927.5, ఇబ్రహింపట్నం వరి 270, నువ్వులు 340, రాగులు 54, మామిడి 375. కథలాపూర్ వరి 2442, నువ్వులు 136, మామిడి 1321.5.



,కోరుట్ల వరి 2664, నువ్వులు 516, మామిడి 3352.5 కొడిమ్యాల 6477 మామిడి 955.9, మల్లాపూర్ వరి 2090, నువ్వులు 681, మామిడి 2505, జగిత్యాల రూరల్ నువ్వులు 86, మామిడి 2162.5,జగిత్యాల అర్బన్ మొక్క జోన్న 23, నువ్వులు 39, 72.5. రాయికల్ వరి 2452, నువ్వులు 248, మామిడి 7247.5, సారంగాపూర్ వరి 180, నువ్వులు 92, మామిడి 185. బీర్‌పూర్ మామిడి 196, ధర్మపురి వరి 106, మొక్కజొన్న 3, నువ్వులు 17, మామిడి 560. బుగ్గారం మామిడి 410. పెగడపల్లి వరి 391, మామిడి 1900, వెల్కటూర్ 742, గొల్లపల్లి మొక్కజొన్న 97, నువ్వులు 18, మామిడి 1850. ఎండపల్లి వరి 1012, మొక్కజోన్న 107.5, నువ్వులు 13.5, మామిడి30, వెల్కటూర్ వరి 1499, మొక్కజొన్న 25, నువ్వులు 5, మామిడి 580 ఏకరాలలో పంట నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ వడగళ్ల వానతో వరి, మొక్కజొన్న, నువ్వులు, రాగులు 21813 రైతులకు సంబందించిన 27072 ఏకరాలలో పంటనష్టం జరిగింది. అలాగే జిల్లాలో మామిడి 10631 మంది రైతులకు సంభందించిన 32722.4 ఎకరాలలో పంటనష్టం జరిగింది.అంతే కాకుండా జిల్లాలో ధాన్యం కేంద్రాలలో విక్రయాలకు తెచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అలాగే, ప్రభుత్వం స్పందించి వడగళ్ల వానతో ఈ యాసంగిలో పంట నష్ట పోయిన రైతులను ఆదుకొని పంటనష్ట పరిహారం అందజేయాలని రైతులు కోరుతున్నారు.





## అన్ని వర్గాలకు చేయూతనివ్వడమే

# తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తురువాయి..

రూ.88 లక్షల వ్యంతో కరీంనగర్ నగర పాలక సంస్థ 12వ డివిజన్ శ్రీరామనగర్ కాలనీ, భగత్ నగర్‌లలో చేపట్టే అబివృద్ధి పనులకు, 25వ డివిజన్ డీసీఎంఎస్ గోదాం నుండి అంబేద్కర్ నగర్ వాటర్ ట్యాంకు వరకు రూ.34 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు, 24వ డివిజన్ కిసాన్‌నగర్‌లో ఒక కోటి ఐదు లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. అన్ని వర్గాలకు చేయూత ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వందల కోట్లుతో మౌళిక సదుపాయాలు, బ్రహ్మాండమైన రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు రోడ్లు గుండల మయంగా ఉండేవని, తెలంగాణ సాధించుకున్నాక నేడు గల్లీ గల్లీకి బ్రహ్మాండమైన రోడ్లు ఏర్పాటు చేసుకున్నామని మంత్రి తెలిపారు. గతంలో పక్కనే లోయర్ మానేరు డ్యాం ఉన్న ప్రజలకు నీరు అందించే పరిస్థితి లేదని, కరెంటు లేక ప్రజలు అరిగోస పడ్డారని మంత్రి తెలిపారు. గత 9 సంవత్సరాలలో రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు సాధించామని మంత్రి తెలిపారు. గృహ లక్ష్మీ పథకం కింద భూమి ఉన్న ఆడబిడ్డలకు ఇల్లు కట్టుకునేందుకు మూడు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. హైద్రాబాద్ తరువాత ఆ స్థాయిలో అభివృద్ధి చెందిన నగరాలలో కరీంనగర్ నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్‌రావు, కార్పొరేటర్‌లు ఎడ్ల సరిత అశోక్, కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతి,భారాస నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మున్సిపల్ డీఈ మసూద్, నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్ షిప్

# ఓపెఓన్ ప్లాట్లకు వేలం పూర్తి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్ షిప్‌లో ఉన్న 22 ఓపెన్ ప్లాట్లకు వేలం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. మంగళవారం గోదావరిఖని సింగరేణి కాలరీస్‌లో నిర్వహించిన రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్ల వేలం ఫేజ్ 2 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి చిక్కులు లేని ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించి, అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో డిటిసిపి ఆమోదం పొందిన రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్ షిప్‌లో మిగిలిన 22 ఓపెన్ ప్లాట్ల వివరాలను స్పష్టంగా తెలియజేస్తూ మ్యాప్ ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఉన్న 22 ఓపెన్ ప్లాట్లలో టైప్ ఎ తొమ్మిది, టైప్ బి తొమ్మిది, టైప్ సి నాలుగు ప్లాట్లకు గాను వేలం పాటనిర్వహించి, పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మూడు విభాగాల్లో ఉన్న రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లను వేలం వేశారు. వేలం పాటలో గెలుచుకున్న వారికి అలాట్‌మెంట్ ఆర్డర్‌ను అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట మాధవ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.నర్సింహమూర్తి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, రాజీవ్ స్వగృహ ఏఈ చిరంజీవి, రామగుండం తహశీల్దార్ జావిద్ పాషా, ఈడిఎం కవిత, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# రైతులు రంది పెట్టుకోవద్దు... ధైర్యంగా ఉండండి

మొదటి పేజి తురువాయి..

**సిరిసిల్ల బ్యూరో, మే ౦2, ప్రభాతవార్త :** రైతులు ఎవరు కూడ రంది పెట్టుకోవద్దని...రైతుకు భరోసానిచ్చే రైతు ప్రభుత్వం కేసీఆర్‌దని.. రాష్టంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు తెలిపారు. మంగళవారం జిల్లాలో వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను మంత్రి కేటీఆర్ పరామర్శించారు. రైతులతో మాట్లాడుతూ కేసీఆర్ మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లో ఐదు దపాలుగా కురిసిన అకాల వర్షాలకు ఇప్పవరకు 17 వేల మంది రైతులకు 19 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రారంబోత్సవం రోజున కెసిఆర్ పేదలు, రైతులు, కార్మికులకు సంబందించిన ప్రయోజనాలపై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల రాష్టంలోని రైతులు అకాల వర్షాలు, వడగండ్ల వానలతో నష్టం జరిగినపుడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఐదు జిల్లాల్లో తిరిగి రైతులకు ఒక భరోసా కల్పించారని గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఇతర జిల్లాలో కూడ పంటలు చేతికొచ్చే సమయంలో రైతుల నోట్లో మట్టికొట్టినట్లు వడగండ్ల వర్షంతో 33 శాతం కంటే ఎక్కువగా దాన్యం రాలిపోయిందన్నారు. రాష్టంలో నీటి వనరులు పుష్కలంగా ఉండడంతో ఒక గుంట భూమి కూడ పడావు లేకుండ సాగు చేశారని మంత్రి తెలిపారు. దీంతో ఇబ్బడి ముబ్బడిగా వచ్చిన దాన్యం పోసుకోవడానికి జాగ లేకపోవడంతో రోడ్లపై కుప్పలుగా ఆరబోస్తున్నారని తెలిపారు. ముస్తాబాద్ మండలంలో ఒకరైతు 4 పుట్ల దాన్యాన్ని రోడ్డుపై ఆరబోయగా వర్షానికి దాన్యం మొత్తం కొట్టుకుపోయిందన్నారు. బిఆర్ఎస్ అంటేనే బారత రాష్ట్ర సమితి అని రైతుకు ఒక భరోసా నిచ్చే పార్టీఅని కెసిఆర్ స్వయంగా రైతు కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతుల సమస్యలు తెలుసునని మంత్రి పెర్కోన్నారు. రైతులకు రైతుబందు, రైతుభీమా, ఉచిత కరంట్, జలవనరుల పెంపు జరిగాయంటే కెసిఆర్ సంకల్పమన్నారు. రైతుబందు కోసం 65 వేల కోట్లు, 40 లక్షల మందికి రైతుభీమా ఇచ్చిన కెసిఆర్ తప్పకుండ రైతులకు అండగా ఉంటారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇటీవల ప్రకటించిన విదంగానే తక్షణ సాయం కింద నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల చొప్పున పరిహారం చెల్లిస్తామని



తెలిపారు. వడగండ్ల వానకు రంగు మారిన, తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. పౌర సరఫరాల మంత్రి గంగుల కమలాకర్‌తో మాట్లాడగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 7.50 మెట్రిక్ లక్షల టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారని చెప్పారు. గత ఏడాది ఇదే సమయానికి కేవలం 4 లక్షల టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేశామని కెటిఆర్ తెలిపారు. నష్టపోయిన రైతులకు త్వరలో పరిహారం అందేలా డబ్బులు విడుదల చేస్తామని తెలిపారు. ప్రదానమంత్రి నరేంద్రమోడి మొన్నటి వరకు ఉచితాలు దేశానికి మంచిది కాదని అన్నారని కర్ణాకట ఎన్నికల్లో ఆయన పార్టీ మూడు సిలిండర్లు, పాలు ఉచితంగా ఇస్తామని మెనిపేస్టోలో ప్రకటించారని తెలిపారు. దేశానికి ప్రధానమంత్రా....కర్ణాటక రాష్ట్రానికి ప్రదానమంత్రా అని కెటిఆర్ ప్రశ్నించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఉచితంగా సిలిండర్లు ఎందుకు ఇవ్వరని, వారంత ప్రజలు కాదా అని ప్రశ్నించారు. పాలు, పెరుగుపై జిఎస్టీ వేసి అదానీ కొనే ఎయిర్‌పోర్ట్‌కు మాత్రం జిఎస్టీ వేయకపోవడంపై అంతర్యం ఏంటని ఆరోపించారు. బిజెపి పార్టీకి, ప్రధానమంత్రికి కర్ణాటక ప్రజలు బుద్ది చెబుతారని తెలిపారు. సచివాలయంలోకి రేవంత్‌రెడ్డిని పోనివ్వకపోవడంపై మంత్రి కెటిఆర్ స్పందిస్తూ సచివాలయం అనేది సచివుల కోసం ఉన్న ఆలయం అంటూ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు కేంద్రంలో శిశువు అనుమానస్పద మృతి

మొదటి పేజి తురువాయి..

బందువుల కథనం మేరకు కరీంనగర్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో భూపాలపట్నం గ్రామానికి చెందిన గోవులకొండ శ్వేత డెలివరి కోసం సోమవారం మాత శిశు సంరక్షణ కేంద్రంలోఅడ్మిట్ అయ్యింది. మంగళవారం ఉదయం నొప్పులు తీవ్రం కావడంతో వైద్యులు పరీక్షించి డెలివరి చేశారు. నార్మల్ డెలివరి చేసే క్రమంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బందువులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన శిశువుకు కుడిచేయి విరిగిందని, వీపు, తల, మెడచుట్టూ గాయాలయాయ్యయని బందువులు ఆరోపిస్తున్నారు. డెలివరి అనంతరం పరీక్షించిన వైద్యులు బాబుకు శ్వాసకు సంబందించి ఇబ్బంది ఉందని ఎమర్జెన్సి వార్డులో ఆక్సిజన్ అమర్చినట్లు తెలిపారు.శిశువుకు సిరియస్‌గా ఉందని మెరుగైన వైద్యం కోసం వేరే హస్పిటల్‌కు తరలించాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే బాబును పరిక్షించగా అప్పటికే విగాత జీవిగా ఉన్నట్లు తెలిపారు. దీనితో శ్వేతభర్త బందువులు హస్పిటల్ సిబ్బందిపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ బాలుడు మృతి చెందాడని ఆరోపించారు. విరిగిన చెయ్యి ఒంటిపై ఉన్న గాయాలకు సమాదానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టెషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# సోషల్‌మీడియాలో జిల్లా కోఆర్డినేటర్లు క్రియాశీలకంగా పనిచేయాలి

## - జిల్లాకోఆర్డినేటర్ కిరణ్‌గౌడ్‌కు ట్యాబ్ అందించి ఏఐసిసి కార్యదర్శి

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ సోషల్‌మీడియా జిల్లా కోఆర్డినేటర్లు కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయటానికి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేవిధంగా సోషల్‌మీడియాలో క్రియాశీలకంగా పనిచేయాలని ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా కోఆర్డినేటర్ ఆరెల్లి కిరణ్‌గౌడ్‌కు ట్యాబ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాల గురించి కార్యకర్తలకు ప్రజలకు వివరించే విధంగా ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో సోషల్‌మీడియా టీంను పెంచుకోవాలని వారితో ఎప్పటికప్పుడు



సమన్వయం చేస్తూ పార్టీ కార్యకలాపాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్, రాష్ట్ర సోషల్‌మీడియా చైర్మన్‌తో పాటు అన్ని జిల్లాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మంథని మున్సిపాలిటీకి సిడిపి ద్వార రూ. 36లక్షలు మంజూరు

## - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటీలో వివిధవార్డుల్లో సిసిరోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం సిడిపి ద్వార రూ.36లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌నుండి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌ద్వార వర్క్స్ మంజూరు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలో యాదవసంఘం కమ్యూనిటీ హాల్‌కు రూ.10లక్షలు, లక్ష్మీదేవర కమ్యూనిటీ హాల్‌కు రూ.5లక్షలు, మసీదువాడ, గౌడ్స్ వాడకు రెండు హైమాస్ లైట్లు, ముత్యాలమ్మవాడలోని కోర్టు వద్ద ఓపెన్ జిమ్‌కు రూ.4లక్షలు, అదేవిధంగా ప్రభుత్వ డిగ్రి కళాశాల వద్ద మెటర్‌రోడ్డు, నడివీధి, చైతన్యపురి కాలనిలో సిసి రోడ్లు ఇతర పనులకు రూ.15లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా ఖాన్‌సాయిపేట ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. 2లక్షలు, ఆరెంద శివాలయం వద్ద బోర్‌తో పాటు మోటర్‌కు రూ.1.25లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా మంథని ముని సిపాలిటీలో వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు రూ.36లక్షలు సిడిపి ద్వార మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మంథని మున్సిపల్ కౌన్సిలర్లు పెం డ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



# జనావాసాల మధ్య ఉన్న గోవధశాలను తరలించండి

## - మున్సిపల్ కమీషనర్‌కు బిజెపి నాయకుల వినతి

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని జనావాసాల మధ్య గోవధశాల ఉండటంతో ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడి నుండి గోవధ శాలను వెంటనే మరోచోటికి తరలించాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు మంగళవారం మున్సిపల్ కమీషనర్ శారదకు వినతి పత్రం అందించారు. జనావాసాల మధ్యన గోవధశాల ఉండటంతో వాటి వ్యర్థాలు అక్కడే పడేయటంతో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని వీటిమూలంగా దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగిపోతుందన్నారు. వీటి మూలంగా ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఇప్పటికైన అధికారులు స్పందించి జనావాసాల మధ్యన ఉన్న గోవధశాలను వెంటనే మరోచోటికి తరలించాలని వారు వినతిపత్రం అందించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, సబ్బని సంతోష్, పోతరవేన క్రాంతికుమార్, బూడిద తిరుపతి, దాసరి శ్రావణ్, కాసర్ల సూర్య, పార్వతి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

అకాల వర్షంతో తడిసిపోయి రంగు మారిన వరిధాన్యాన్ని ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రైతులవద్ద నుండి కొనుగోలు చేయాలని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాల్లోని వరిధాన్యకొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో ప్రభుత్వం ఉత్సాహం చూపటం లేదని ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు, మంత్రులకు నూతన సచివాయంపైన ఉన్న శ్రద్ధ రైతులపైన లేకుండా పోయిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యానికి ఏలాంటి అంక్షలు పెట్టకుండా వెంటనే రైతులకు మద్దతుధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరిపార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మేదరవేన ఓదెలు, యువత నాయకుడు బడుగు మహేశ్, మహిళా నాయకురాలు మెండె లక్ష్మీ, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు భరోసా

హుజూర్‌నగర్‌రూరల్ మే 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ షేక్ సలీమారంజన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామానికి చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు ఏపూరి వీరమ్మ, మేకపోతుల రమ్య, అమరబోయిన లింగమ్మ, పాల్దనబోయిన సైదమ్మ, జొన్నలగడ్డ నాగమణి, మెండెం లింగమ్మ, ముదిగొండసైదమ్మలకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. నారోగ్యానికి గురై పలు ఆస్పత్రులలో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికీ సిఎం రిలీఫ్‌ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందజేస్తామని పేదల ఆరోగ్యంపాలిట సంజీవనిలా సిఎం సహాయనిధి పథకం తోడ్పాటునిస్తుందని అన్నా రు. ే గండు చినసైదులు,,, కనకయ్య, బత్తిని నాగరాజు, వట్టెపు మధు, కాంపాటి శ్రీను, స్థాని క బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

రామగిరి - ప్రభాతవార్త

ఆర్జీ3 ఏపి ఏరియాలోని వర్క్ పీపుల్స్‌స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేది నుండి 25రోజుల పాటు సెంటినరికాలనిలోని రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణంలో నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ3 జిఎం టి.వెంకటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు ప్రభావిత పరిసర గ్రామాల చిన్నారుల కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పుట్‌బాల్, వాలీబాల్, ఆర్చరీ, హాకీ తదితర క్రీడలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు 18 సంవత్సరాల లోపు వయసు ఉండాలని అర్హులైన ఆసక్తిగల వారు జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 9346147111నంబర్‌కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# ఎల్లంపల్లి భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ సమస్యలను పరిష్కరించండి

## - మంత్రి కొప్పులను కోరిన ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎల్లంపల్లి భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ముంపు గ్రామాల పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తమ భూములు త్యాగం చేసిన భూనిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. రామగుండం నియోజక వర్గంలోని ఎల్లంపల్లి, మద్దిర్యాల, పొట్యాల, వేంనూర్, ముర్మూర్ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలతో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని అన్నారు. మంత్రి దీనికి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

ఎండిని కలిసిన ఎమ్మెల్యే...

ఈ నెల 8వ తేదీన రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ రామగుండం నియోజక వర్గంలో ఐటి పార్కు, ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి నర్సింహా రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి పలు విషయాలపై మాట్లాడారు.

# ఇంటింటికి చేరుతున్న ఎర్రదండు

చింతపల్లి,2మే,ప్రభాతవార్త:



ఇంటింటికి సిపిఐ ప్రచారంలో భాగంగా17వ రోజు చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం పలు గ్రామాలలో బైక్ ర్యాలి నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో , ఆటపాటలతో ప్రజలను ఆకట్టుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి చింతపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ నల్లగొండ సమగ్రాభివృద్ధికి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉజ్జిని యాదగిరిరావు, ఆర్. అంజయ్య నాయక్; పల్లె నరసింహా, పల్లా దేవేందర్‌రెడ్డి, బి. వెంకటరమణ, ఎండి. మైనొద్దిన్, పోలె వెంకటయ్య, బుచ్చిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి,కనకాచార్, శైలేష్. అంజనేయులు, ఆరెకంటి రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, శేఖరాచారి, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి 02 ప్రభాతవార్త



పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి వచ్చిన గ్రూప్-1,2,3,4 మరియు గురుకుల టీచర్స్‌కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్లు పోటీ పరీక్షలకు తర్ఫీదు తీసుకుని విద్యార్థులకు ఈ పుస్తకాలను వినియోగించుకోని మంచి ఉద్యోగాలు సాధించాలని కొనియాడారు. గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్స్ అందించేందుకు కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎంవి.రంగారావు, గ్రంథాలయ సేవకులు పులిపంపుల సోమయ్యగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్లు వహీద్, అఖిల్, శ్యాంసుందర్, ఎల్లయ్య, వెంకటేష్, గోపగాని వెంకన్న, గౌస్ పాష తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత సమాజమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి 02 ప్రభాతవార్త



అంధత్వ రహిత సమాజమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంచ తండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఈ మేరకు అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకోని మందులు అద్దాలు పొంది కంటి సమ్యలను దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, స్థానిక సర్పంచ్ శారద మాన్సింగ్, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు షెడ్లను పరిశీలించిన అధికారులు
## వార్త ఎఫెక్ట్

తిరుమలగిరి 02 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో దళిత బంధు అవినీతి అక్రమాలపై కథనాన్ని ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు మంగళవారం మండల పిఆర్ ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో దళిత బంధు షెడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన షెడ్ల అవకతవకలపై పరిశీలించి బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా అనూకూలంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట కాంట్రాక్టర్ నాగయ్య తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలంటూ అంబేద్కర్‌కు వినతిపత్రం

తుంగతుర్తి 02 ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు మెయిన్ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న తమన ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గత ఐదు రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం గాని అధికారులు గాని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోరికలను అంగీకరించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు వెంకటలక్ష్మి, కోశాధికారి కృష్ణ. శేఖర్, శ్రీధర్, నవీన్, జ్యోతి, సురేష్, రమేష్, లింగా, దత్తు, భీమారెడ్డి, శ్రీకాంత్, శ్వేత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు సొమ్ము దళితులకే అందాలి

తిరుమలగిరి 02 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాబడిన దళిత బంధు సొమ్ము దళితులకే అందాలని దళిత బంధు అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. తొండ గ్రామంలో జరిగిన దళిత బందు అవినీతి ఒక తొండ గ్రామంలోనే కాదు తిరుమలగిరి మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిందని ఈ పథకంపై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపించి దళితులకు రావాల్సిన దళిత సొమునంమ దళితులకే ఇప్పించాలన్నారు. దళిత బంధులో ఇంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ అధికార పార్టీ నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిఎం కెసిఆర్ దళిత బంధు అవినీతిపై చిట్టా ఉందని చెప్పి చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన అన్నారు. దళిత బంధు లబ్దిదారులకు రావాల్సిన దళిత బంధు సొమ్ము మొత్తం చెల్లించి కమిషన్ తిరిగి లబ్దిదారులకు అందేవిధంగా చర్యలు తీసు కోవాలని లేని యెడల వైఎస్సార్ టిపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పరమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్‌లో మరణించిన రాములు కుటుంబ సభ్యులకు పరామర్శ

తిరుమలగిరి 02 ప్రభాతవార్త



ఇటీవల మొండ్రాయి సమీపాన యాక్సిడెంట్‌లో మృతి చెందిన తాటిపాముల రాములు మృతదేహానికి వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేసి వారి కుటుంబానికి వైఎస్సార్ టిపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న, ఎర్ర మొగులయ్య, యాదగిరి, పరమేష్, రాము, దయానంద్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సివిల్ జడ్జీ నిహారికకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త




కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జీ నిహారిక బదిలీపై వెళ్తున్న సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సయ్య, కార్యదర్శి బైరి విజయ్, ఉపాధ్యక్షుడు కొంపల్లి సురేష్, కోశాధికారి రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వందన, లేడీ రిప్రెసెంటేటివ్ సదుల మాధురి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు విజయ్ సాయి, అరుణ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఈ నెల 7న తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ భరోసా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండలాధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్‌జీ కుమారీమాయవతి వస్తున్నారని, తెలంగాణ బహుజన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఇంచార్జీ తెడ్డు శేఖర్, ఉపాధ్యక్షులు శనిగారపు ప్రశాంత్, రాజేష్, అరవింద్, నీలకంఠం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సర్వే నెంబర్ 923లో గల 52ఎకరాల పరంపోగు భూమి కలదని, అట్టి భూమి అక్రమణకు గురౌతున్నదన్నా సమాచారం మేరకు మోఖపై వెళ్లి విచారణ చేయగా, సీపీయం పార్టీ నాయకులు లేల్లెల బాలకృష్ణ, తిరుపతినాయక్, ఎంఏ.చౌదరి, గుమ్మడి రమేష్, రజియాసుల్తానాలు ఆర్ఐ భూమేష్, వీఆర్ఏ దానవేని అశోక్‌లపై గొడవకు దిగి దాడి చేసి చంపుతామని బెదిరించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీఓ వినోద్‌కుమార్‌కు ట్రెసా జిల్లా కార్యవర్గం ఆధ్వర ్యంలో వినతి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇరువురు వ్యక్తులు సుమారు 2వందల మంది బట్టలు, కర్రల సహాయంతో భూమిని అక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తూ అట్టి భూమిలో ఇటుకలతో నిర్మించగా వారికి అడ్డుకున్నామన్నారు. తన విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దాడికి పాల్పడడం హేయమైన చర్యలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రెవెన్యూ అధికారులకు భద్రత కల్పించాలన్నారు.

# జగిత్యాల వార్త

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

### నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>



కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆరోగ్యం కుదుట పడాలని,ఆయన త్వరగా కోలుకోవాలని భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన త్వరగా కోలుకోవాలని నాయకులు అందరూ దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,రాష్ట్ర సీనియర్ నాయకులు ఎలగందుల చంద్రశేఖర్,బిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,సీనియర్ నాయకులు చందా సుగుణాకర్‌రావు,గంద్ర ప్రవీణ్‌రావు,షీలా గంగారాం,వనమాల సత్యనారాయణ,బండి సత్య నారాయణ, తూనికి అంజన్న,కొలుగురి ప్రసాద్‌రావు,నరేందుల శ్రీనివాస్,బొందుకూరి శ్రీనివాస్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## విషుశర్మకు పురాణబ్రహ్మ బిరుదు ప్రధానం

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>



జగిత్యాల వాస్తవ్యులు,ప్రముఖ వేద పండితులు తీగుళ్ల విషుశర్మకు పురాణబ్రహ్మ బిరుదును మంగళవారం ట్రస్ట్ సభ్యులు ప్రధానం చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో వారం రోజుల పాటు శివపురాణం మహాత్యం గురించి విజయవంతంగా ప్రవచనాలు గావించిన సందర్భంగా ప్రముఖ చరిత్రకారులు జైశెట్టి రమణయ్య కుటుంబ సభ్యులు జెశెట్టి రాజశేఖర్,సీతలు,విషుశర్మకు ఇట్టి బిరుదుతో పాటు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాంపట్టి రవీంధర్,ఊటూరి అశోక్‌బాబు,రమాదేవి,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచండి

### అకాల వర్షాలతో అన్నదాతలకు నష్టం
### కొనుగోళ్లు అన్ని చోట్ల చేపట్టాలి
### టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ రాజన్న డిమాండ్

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>



కోసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతన్నలకు అకాల వర్షాలతో నష్టం జరుగుతుందని కొనుగోళ్లలో వేగం పెంచాలని తెలుగుదేశం జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ మహంకాళి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల మండలంలోని పలుగ్రామాల్లో కొనుగోళ్ల కేంద్రాల్లో రైతుల తడిసిన వరిధాన్యాన్ని టిడిపి నాయకులతో కలిసి రాజన్న పరిశీలించారు.ఈ సందర్భంగా మహంకాళి రాజన్న మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కోసి కొనుగోలు కేంద్రాల్లో పోసారన్నారు.కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో కురిసిన అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారన్నారు.వరిధాన్యంలోని తేమ పేరిట జరిగే ఆలస్యంతో రైతులు దళారులకు 16 వందలకే అమ్ముకొంటూ నష్టపోతున్నారన్నారు.రైతుకు పంటకు గిట్టుబాటు ధర వరికి 3 వందలు, మక్కలు, పప్పు ధాన్యాలకు 5 వందలు, పసుపు, మిర్చి 15 వందలు ఇవ్వాలని రాజన్న ప్రభుత్వాన్ని కోరారు. సత్వరమే అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారం భించాలని, కొనుగోళ్లు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని మహంకాళి రాజన్న కోరారు.స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించి వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు బత్తుల కొండయ్య యాదవ్, సోమ నారాయణరెడ్డి,కోయ బాలకృష్ణ, నక్క లక్ష్మణ్,అరికేల గంగారెడ్డి, నారాయణ, గంగన్న, శ్రీనివాస్,బత్తుల రాజశేఖర్, రమేష్,లింగన్నలు ఉన్నారు.

# బాలామృతం ప్లస్‌తో పిల్లలకు ఎన్నో లాభాలు

### ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత

<u>గొల్లపల్లి,ప్రభాతవార్త :</u>



న్యూట్రిషన్స్,క్యాల్షియం,జింకు,ప్రొటీన్స్ ఉండే బాలామృతం ప్లస్‌ను ఆహారంగా తీసుకోవడం వల్ల పిల్లలు ఎంతో ఆరోగ్యంగా,బలంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్(పిడి) అంగన్వాడీ గ్రామంలో ఎమ్ఎఎమ్ (మోడ్రరేట్ ఆక్చువల్ మిల్నట్రిషన్) తక్కువ తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలకు,ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు వారి యొక్క బరువులు,ఎత్తు,చుట్టు కొలతలు తీసిన ప్రకారంగా వారికి గ్రామ సర్పంచ్,ఎంపిపి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అధ్యక్షతన బాలామృతం ప్లస్‌ను మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ బాలామృతం ప్లస్ ఉండే పదార్ధాలు వేయించిన గోధుమలు, వేయించిన శెనగపప్పు,మిల్క్‌పౌడర్,వేయించిన పల్లీలు, వేయించిన అటుకులు, చక్కెర నూనె, క్యాల్షియం, విటమిన్ ఏ,బి,వన్, బి,టు, బి12,సి, పోలిక్ యాసిడ్ నియాసిన్ జింకులతో బలపర చబడిందని,తల్లులకు వివరించి బాలామృతం ప్లస్ పిల్లలకు పెట్టేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని,గాలి సోకకుండా ఒక డబ్బాలో నిల్వ చేసుకోవాలని,పిల్లలకు ఒక గిన్నెలో తీసుకొని పరిశుభ్రమైన వాటర్ చేర్చి మిశ్రమం మెత్తగా అయ్యేంతవరకు కలిపి చెంచాతో బిడ్డకు తినిపించాలని అన్నారు. పిల్లలకు లడ్డులాగా, పాయసం, ఇడ్లీ,చపాతి, దోసెలాగా తయారు చేసి ఇవ్వాలని తల్లులకు మమత వివరించారు.పిల్లల బరువును బట్టి బాలామృతం ప్లస్ ప్యాకెట్స్ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,గ్రామ సర్పంచ్ ఇరవేణి రమేష్,ఉప సర్పంచ్ చిత్తారి అంజవ్వ,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ,ఎంపివో సురేష్‌రెడ్డి,ఐకెపి ఎపియం త్రివేని,ఐకెపి మండల అధ్యక్షురాలు అనిత, అంగన్వాడీ టీచర్స్ లాల్‌బి, లలిత, హరిత, వివోఏ కాశ అంజలి,పబ్బ జయపాల తల్లులు పాల్గొన్నారు.

## సమస్యలపై పెన్షనర్స్ సంఘం వినతి

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆదేశాల మేరకు జిల్లా లైబ్రరీ అధికారి సిహెచ్ సోఫియాకు పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని జిల్లా ట్రెజరీ అధికారి ఛాంబర్లో టిఉద్యోగుల జెఎసి అనుబంధ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా ,వివిధ మండలాల యూనిట్ల సంఘ ప్రతినిధులు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తమ సమస్యలను జిల్లా ట్రెజరీ అధికారికి వివరించి రాష్ట్ర ట్రెజరీ డైరెక్టర్‌కు పరిష్కారం కోసం పంపాలని కోరారు.ప్రతినెలా పెన్షనర్స్ నుంచి ఆదాయపు పన్ను పెన్షన్ నుంచి మినహాయింపు వద్దన్నారు.చాలా మంది పెన్షనర్స్ ఆదాయపు పన్ను పరిధిలోకి అసలే రారని,కాగా పలువురు వివిధ టాక్స్ మినహాయింపులు (జీవితా భీమా,ఇంటి ఋణం,ఇంటి అద్దె,వైద్య ఖర్చులు,ఫిక్స్‌డ్ డిపాజిట్లు తదితరాలు)చేసుకున్న వారికి సైతం పన్ను మినహాయింపులు ఉంటాయని, వీరు అలాగే వయో వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితం అయిన పెన్షనర్స్‌కు ప్రతి నెలా ఆదాయపన్ను పెన్షన్ నుంచి మినహాయిస్తే ఆర్థిక సంవత్సరం తరువాత తిరిగి ఎక్కువ ఆదాయపన్ను చెల్లింపుకు గురయిన వారు అట్టి డబ్బు తిరిగి పొందుటకు ఆదాయం పన్ను ప్రాక్టీషనర్స్ చార్టర్ గణకుల వద్దకు రీఫండ్ కోసం ఫైలింగ్ చేయడంలో నానా ఆర్థిక ఇబ్బందులు,శారీరక ఇబ్బందులకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు,ఎస్టీవో గణేష్ లకు క్షేత్ర పరిధిలో వారికి సైతం కలిగే సమస్యలు చెప్పారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాధ్యాక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి,ఉపాధ్యాక్షులు వెలుముల ప్రకాష్, ఎండి.యాకూబ్, బి.కరుణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు పి.అశోక్‌రావు, సత్యనారా యణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, వివిధ మండల యూనిట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జివో విడుదల చేయాలి

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మండల కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు మద్దతు పలికి వెంటనే వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని భారత్ సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు,అక్కినపెల్లి కాశీనాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషనరీ కాలం పూర్తి చేసుకున్న రెగ్యులర్ చేయాలని,జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జివో విడుదల చేయాలని,గడిచిన 4 సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని జివోపి ఎస్‌లను కూడా రెగ్యులర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రక టించాలని, మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు



కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.వెంటనే పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఎలగందుల చంద్రశేఖర్,బిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,సీనియర్ నాయకులు చందా సుగు ణాకర్‌రావు, గంద్ర ప్రవీణ్‌రావు,షీలా గంగారాం,వనమాల సత్య నారాయణ, బండి సత్యనారాయణ,తూనికి అంజన్న, కొలుగురి ప్రసాద్‌రావు, నరెందుల శ్రీనివాస్,బొందుకూరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

కోరిన కోర్కెలు తీర్చే అత్యంత పురాతనమైన మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులోని కొండ స్వామి ఆలయంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంల వేదపండితులు మాధవచారి కమనీయంగా జరిపించారు. ఆలయంలో ఉదయం స్వామికి వారికి అభిషేకం, ఎదుర్కొలును పంచాయితీ కార్యాలయం నుంచి కొండస్వామి ఆలయం వరకు డప్పుచప్పులతో మంగళహారతుల మధ్య ఊరేగింపుగా తీసుకవచ్చి, ఆగ్ని ముఖం, ధ్వజాపటాదివాసం, ధ్వజారోహణం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.



అనంతరం పురోహితులు స్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ చేసి అనంతరం స్వామి వారి కళ్యాణం వైభంగా జరిపారు. ఇట్టి కళ్యాణ మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులు ఆలయాభివృద్ధి కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌కుమార్ స్వామి వారిని దర్శించుకుని ఆలయాభివృద్ధి కొరకు రూ.ఒక లక్ష రూ.లను కమిటి నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోగ వందన-గంగాధర్, బిజెపి మండలా ధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, పిడుగు తిరుపతిరెడ్డి, ఆలయాభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కనుల పండువగా వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం

**నేత్రపర్వంగా సాగిన కళ్యాణోత్సవం**

**స్వామివారికి ప్రత్యేక పూజలు**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. మంగళవారం శ్రీరాధ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ మదనవేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారిని శుద్ద జలం, పంచామృతాలతో అభిషేకించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భేరితాడనం, దేవత్వానం, నవగ్రహ హోమారంభం, ధ్వజారోహణ, గోధూళికా, స్వామివారి కళ్యాణం, అగ్ని ప్రతిష్ట హావనం, బలిహారణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వివిధ రంగుల పూలమాలలతో శ్రీ వేణుగోపాల స్వామి, రాధ రుక్మిణీసత్యభామ సమేత శ్రీ మదనగోపాల స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను అందంగా ముస్తాబు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణలు, భక్తుల కరతాళ ధ్వనుల మధ్య, ముత్యాల తలంబ్రాలతో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.

## సమస్యలు పరిష్కారించాలని ఎంపిడిఒకు వినతి పత్రం అందజేత

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు, కారోబార్‌లకు అసిస్టెంట్ కార్యదర్శి ఇవ్వాలని, తగిన వేతనాలు ఇవ్వాలని సిబ్బందికి ఇఎస్ఐ, పిఎఫ్ భీమా చేయాలని సిబ్బంది మృతి చెందితే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ ఎంపిడిఒ సూపరిండెంట్ నరసింహారెడ్డికి గ్రామ పంచాయితీ సిబ్బంది మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు వాసాల రాములు, కార్యవర్గ సభ్యులు కృష్ణ, శేఖర్, శ్రీనివాస్, వినోద్, గంగారాజం, గంగు, లక్ష్మినర్సు, రాజు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్, రవి, రాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిరస్తాను కాపాడాలంటూ వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని సర్వే నెంబర్ 1356ను ఆనుకొని ఉన్న 33ఫీట్ల ఆదిరస్తాకు సంబంధించి వివరాలు, హద్దులు తెలుపాలని కోరుతూ పట్టణానికి చెందిన ఎక్కల్‌దేవి భాగీర్త్, ఎక్కల్‌దేవి ప్రభాకర్ తహశీల్దార్ రాజేశ్, కమీషనర్ అయాజ్‌కు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 1356ను ఆనుకొని ఉన్న 33ఫీట్ల ఆదిరస్తా తహశీల్దార్ కార్యాలయం నుండి హద్దులను గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం ఆ రోడ్డును సుమారు 8పీట్లను ఆక్రమించుకొని నిర్మాణం చేసినారని, అట్టి అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి ఆదిరస్తాను కాపాడాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ మీడియా టియుడబ్ల్యు ఐజెయు ఉపాధ్యక్షుడు మహ్మద్ ఆజీమ్ జన్మదిన వేడుకలను మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను ఆజీమ్ కట్ చేసి కేక్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆగసురేష్, ప్రధాన కార్యదర్శులు బూరం సంజీవ్, మ్యాకల శివ, గౌరవాధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు మాసుల ప్రవీణ్, సహాయ కార్యదర్శి తరి రాజశేఖర్, దికొండ మురళి, హేమద్, మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**-తెలంగాణ జన సమితి రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ జన సమితి రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 ఉద్యోగ నోటిపికేషన్ ద్వారా ఎంపికైన జూనియర్ పంచాయితీ సెక్రటరీలను, ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించబడిన పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ 12న 4సం.లు ఉద్యోగం కాలాన్ని పూర్తి చేసిన జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను నోటిఫికేషణ్ ప్రకారం రెగ్యులర్ చేయాలని తెలిపారు. కాగా గత 5రోజులుగా మండల పరిషత్ కార్యలయం ముందు సమ్మె చేయుచు నిరసన తెలుపుతున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను దీక్ష శిబిరంను జెపిఎస్, ఒపిఎస్‌లు మద్దతు తెలిపారు. జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ గత 4సం.ల సర్వీస్ కాలాన్ని లెకి ్కంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంతి రమేష్, టిజెఎస్ మండలకన్వీనర్, టిజెఎస్ నాయకులు రెబ్బటి మల్లయ్యయాదవ్, కార్యదర్శి కళల ప్రవీణ్, జెపిఎస్ మండల కన్వీనర్ గూడూరి శ్రీకాంత్, జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

## మురికి కాలువ నిర్మాణంకు సర్పంచ్ భూమిపూజ

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్న మండలంలోని వేమలుకుర్తి గ్రామంలో మురికి కాలువ నిర్మాణం కోసం సర్పంచ్ సున్నం నవ్యశ్రీ మంగళవారం భూమిపూజ చేశారు. ఇట్టి నిర్మాణంను గ్రామపంచాయితీ నిధులు రూ.2లక్షలతో 6వ వార్డులో చేపట్టి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. విడతల వారిగా గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆసతిపెద్దరాజం, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, వార్డు సభ్యులు రాదారపు ప్రభాకర్, కమ్మరిపెల్లి గంగమల్లయ్య, కల్లెడ నర్సయ్య, బర్మ మల్లయ్య, మాలెపు అంజయ్య, సున్నం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న తెలిపారు. మండలంలోని యామపూర్ సహకార సంఘ పరిధిలోని వేములకుర్తి, కోజన్‌కొత్తూర్, కేశాపూర్ గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు చైర్మెన్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లో అమ్మక కొనుగోల్లు జరిపి లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల మహేష్, దాసరి పోశెట్టి, సహకార సంఘ ఉపాధ్యక్షుడు ఆరె గంగారెడ్డి, కరీంనగర్ జిల్లా మాజీ డైరెక్టర్ ఆరె రాజ్‌కుమార్, నాయకులు సున్నం సత్యం, దెశెట్టి రాజరెడ్డి, ఉపసర్పంచ్ ఆసతిపెద్దరాజం, విండోడైరెక్టర్‌లు గుజ్జ గంగాధర్, దొనికెన రాజేష్, అన్నపు రాజరెడ్డి, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు పొతరాజు శివరాజం, విడిసి చైర్మెన్ నాంపల్లి వెంకటాద్రి, రాదారపు దేవదాస్, ఆరె రమేష్, చంద్ర రెడ్డి, గుమ్మల నరేష్, వర్మ, రాధారపు ప్రభాకర్, రమేష్, మహేష్, సున్నం రమేష్, పుప్పాల నరేంధర్, పట్నం నర్సయ్య,త దితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు పారిశుద్ధ్య కార్మికుల ఆధ్వర్యంలో పాలాభిషేకం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

కార్మికుల దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సిఎం కెసిఆర్ రూ.వెయ్యి వేతనం పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పాతబస్టాండ్ కూడలి వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి, పిప్పెర శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ఎకరానికి 25 వేల రూపాయల నష్ట పరిహారాన్ని రైతులకు అందించాలి

## -రైతులను ఆదుకోవాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త :

వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల రూపాయల తక్షణసాయాన్ని అందించాలని వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ రెవెనూ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు



నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పంట నష్టాన్ని తొందరగా అందించాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానకు నష్టపోయిన రైతున్నలకు తక్షణమే నష్టపరిహారం అందించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని పోసి 20 రోజులు గడిచినా ప్రభుత్వం కొనుగోలు చేపట్టకపోవడంతో వడగండ్ల వానకు తడిసి ముద్దయిందని తెలిఆపరు. వెంటనే రైతులకు టార్పాలిన్ కవర్లను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ సిద్దోగం

## -భారీగా తరలివచ్చిన భక్తులు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమం మంగళశారం ఘనంగా నిర్వహించారు. సోమవారం నుండి బుధవారం వరకు సిద్దోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి గౌడ సంఘం నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీన్యిర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక అంజిబాబు, మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు, నాయకులు బైరగోని రమేష్‌గౌడ్, పుల్కం రవి, బొడిగె అనిల్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బండారి హన్మాండ్లుగౌడ్, వార్డు సభ్యులు



నేతికుంట అనిల్, గుండ శేఖర్‌గౌడ్, సత్యంగౌడ్, బుర్ర తిరుపతిగౌడ్, దేవరాజంగౌడ్, నీరటి శ్రీనివాస్, రాచర్ల శేఖర్, నర్సయ్య, మాడిపల్లి దేవయ్య, మారం దేవయ్య, మహేష్, పొన్నం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు...

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ నేతలు మంగళవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ పంట నష్టపోయని రైతులకు నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలు ఎటుపోయాయని ప్రశ్నిం



చారు. ఓటు ట్యాంకు రాజకీయం చేయడం తప్ప అకాల వర్షాలాతో విలపిస్తున్న రైతులకు అండగా ఉండాలన్న సోయి కనీసం లేదన్నారు. రైతులు అరిగోసలు పడుతుంటే వాళ్ల ఓట్లతో గెలిచిన అధికార పార్టీ ఎమ్మెల్యేల జాడలేదని మండిపడ్డారు. రైతులకు సరిపడా టార్పాలిన్లు కవర్లు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగంగౌడ్, జిల్లా నాయకులు లింగాల భూపతి, నగరం సత్యనారాయణరెడ్డి, మండల రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, బాలసాని శ్రీనివాస్, పయ్యావుల శ్రీకాంత్, మధు, విక్కి, రైతులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చులగారి పర్శరాములుగౌడ్ కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు మంగళవారం పరామర్శించారు. పర్శరాములుగౌడ్ దుబ్బాక మండలంలో ఓ దినపత్రిక పాత్రి కేయునిగా పనిచేస్తుండగా, అతని మాతృమూర్తి లక్ష్మి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెల్లి కుటుంబాన్ని ఓదార్చి పాత్రికేయునికి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దూరు పర్శరాములు, నాయకులు దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, బట్టు ప్రవీణ్, శ్రావణ్ యాదవ్, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

వాణి విద్య విహార్ జూనియర్ కళాశాలలో 1993-95 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గౌతమీనగర్‌లోని ఎస్ఎ బాంకెట్ హాల్‌లో జరిగింది. ప్రస్తుతం ఎవరెవరు, ఎక్కడెక్కడ, ఏఏ రంగాల్లో స్థిరపడ్డారో ఒకరినొకరు అడిగి తెలుసుకుంటూ, తమ చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభూతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఈ సందర్భంగా వారు ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కళాశాల వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు పిటి.స్వామి, కళాశాల అధ్యాపకులను ప్రత్యేకంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఇల్లందుల శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, రాజ్‌కుమార్, రాజేందర్, సంపత్, కసనగొట్టు కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే ఎలాంటి పరిణామాలు జరుగుతాయో వివరించారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహము చేయాలని సూచించారు. అదేవిధంగా ఐకేపి సమావేశంలో కూడా బాల్య వివాహాలు, మిషన్ వాత్సల్య గురించి వివో అధ్యక్షురాలులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపిడివో, గుడి పూజారి, ఫాస్టర్, ఎంఈవో, పోలీసు అధికారులు పాల్గొని వారి వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. అనంతరం బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని కమిటీ తీర్మానించారు.

# బద్దిపోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు నైవేద్యం వండుకొని ఆటపాటలతో ఆలయానికి చేరుకొని క్యూలైన్ల ద్వారా అమ్మవారికి బోనం సమర్పించారు. భక్తులతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలన్నీ రద్దీగా మారాయి. కల్లుసాక పెట్టి మొక్కులు తీర్చుకొన్నారు.




# పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మహేందర్‌రెడ్డి మద్దతు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె మంగళవారంతో ఐదవ రోజుకు చేరింది. భాజపా నాయకులు సమ్మెకు మద్దతు ప్రకటించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. వెంటనే వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గుండాటి వెంకట్‌రెడ్డి, భాజపా మండలాధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు బోడ మల్లేశం, అజయ్, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, లింబాద్రి, పంచాయతీ కార్యదర్శులు పురుషోత్తం, ఉస్మాన్, జ్యోతి, స్రవంతి, ప్రవీణ్, రమేష్, కృష్ణ, మహేష్, రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పరదాలు అందించిన బొద్దుల

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలంలో వారం రోజుల పాటు కురిసిన వడగండ్ల తో కురిసిన భారీ వర్షాలకు జూలపల్లి మండలం వాడకాపూర్ గ్రామానికి చెందిన పూరి గుడిసెల మీద ఉన్న పరదాలు ధ్వంసమై నిలువ నీడ లేకుండా ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జడ్‌పిటిసి బొద్దుల లక్ష్మణ్ ను కోరగా వెంటనే స్పందించి వేల్పుల రమేష్, చిలుక రాజు లకు కవర్లను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అడిగిన వెంటనే కవర్లను అందించిన బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహంకాళి తిరుపతి, భారతీయ రాష్ట్ర సమితి మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్, మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ళ రాములు, తువ్వా కనకయ్య, వేల్పుల లింగయ్య, జెట్టి రాజయ్య, మల్లయ్య, గట్టయ్య, లచ్చయ్య, ఓదెలు, గోపయ్య, కనకయ్యలు పాల్గొన్నారు.

# గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలి

ఎలిగేడు, ప్రభాత వార్త:

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడలలో రాణిం చాలని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష అన్నారు. ఎలిగేడు మం డలం ముప్పిరి తోట గ్రామంలో నిర్వహించిన



బహుజన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ.... యువత చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. టోర్నమెంట్‌లో మొదటి విజేతగా నిలిచిన గట్టిపల్లి టీంకు 25వేల బహుమతి ని అందజేశారు. రెండో విజేత ముప్పిరితోట టీంకు 15వేలు, మూడో బహుమతి రావులపల్లి టీంకు 5 వేలు, నాలుగో బహుమతి ముప్పిరి తోట టీంకు 5వేల బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ ములుగురి చంద్రశేఖర్, అసెంబ్లీ కోశాధికారి ఎండి. రియాజ్, ఎలిగేడు మండలం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మారం సతీష్, దూళికట్ట సెక్టర్ ఇంచార్జ్ జి. శ్రీను, ముప్పిరితోట బూత్ ప్రెసిడెంట్ రేషవేణి తిరుపతి, భూసారపు రాములు గౌడ్, సీనియర్ నాయకులు బొంకూరి సాగర్, బీవ్డ్ టీం సాగర్, అల్లి రమేష్, గుల్లే సంతోష్, టోర్నమెంట్ ఆర్గనైజర్ బత్తిని తిరుపతి, మెట్టు శ్రీకాంత్, పూరెల్ల సాయి, మైలారపు నాగరాజ్‌లు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సమస్యలను పరిష్కరించండి

**- మంత్రి కొప్పులను కోరిన ఎమ్మెల్యే కోరుకంటి**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎల్లంపల్లి భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేరజీ ముంపు గ్రామాల పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తమ భూములు త్యాగం చేసిన భూనిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. రామగుండం నియోజక వర్గంలోని ఎల్లంపల్లి, మద్దిర్యాల, పొట్యాల, వేంనూర్, ముర్మూర్ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలతో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని అన్నారు. మంత్రి దీనికి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

**ఎండిని కలిసిన ఎమ్మెల్యే...:** ఈ నెల 8వ తేదీన రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ రామగుండం నియోజక వర్గంలో ఐటి పార్కు, ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి నర్సింహా రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి పలు విషయాలపై మాట్లాడారు.

# మంత్రి కొప్పులను కలిసిన జడ్పిటిసి బొద్దుల






**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని ఛాంబర్‌లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలబొకేను అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. భవిష్యత్ అవసరాలకు వీలుగా సకల సౌకర్యాలతో ముఖ్యమం త్రి కెసిఆర్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంను నిర్మించారని అన్నారు. ఈ సచివాలయానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టడం గొప్ప విషయమని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పట్ల, వారి ఆశయయాల పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. 26 నెలల రికార్డు సమయంలో ఇం భారీ భవనాన్ని నిర్మాణం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఇంత చక్కటి సచివాలయ భవనాన్ని నిర్మించడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంటలను పరిశీలించిన రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గల నువ్వుల, పెసళ్ల, మినుముల పంటలను రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. గత సంవత్సరం సీతంపేటను రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం వారు దత్తత తీసుకున్నారు. రైతుల కోసం నువ్వుల, పెసళ్ల, మినుముల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంట సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను కేంద్రం శాస్త్రవేత్తలను పరిశీలించారు. దిగుబడి ఎంత వస్తుందనే విషయాన్ని పంట సాగు చేస్తున్న రైతులు బోయిని రాజమల్లు, లింగం మల్లయ్య, లింగం వదినయ్య నుంచి శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకున్నారు. పత్తి పంట తరువాత భూములు ఖాళీగా ఉండవద్దనే ఉద్దేశ్యంతో కృషి విజ్ఞాన కేంద్రం వారు రైతులకు ఈ పంటలను వేసుకోవాలని విత్తనాలు అందజేశారు. రైతులకు మేలు చేసే కార్యక్రమాలు అందిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం పిసి అండ్ హెడ్ డాక్టర్ ఎ.శ్రీనివాస్‌కు, శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ మృతిక్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ భాస్కర్ రావు, డాక్టర్ వినోద్ కుమార్‌కు, డాక్టర్ బి.నవ్య, డాక్టర్ అర్చనలకు రైతులు పక్షాన సర్పంచ్ పులిపాక నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు గంగుల కుమార్, లింగం మల్లయ్య, కూరాకుల పర్వతాలు, లింగం చంద్రయ్య, మామిడి సంపత్, కురాకుల చంద్రయ్య, జక్కుల సది, బోయిని రాజమల్లు, జక్కుల సతీష్, బోయిన సాయి తదితరులున్నారు.



## పురోహితుడు శివ కుమార్‌కు మహానంది అవార్డు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆధ్మాత్మిక సేవా రంగంలో సేవలు అందించినందుకు గాను పెద్దపల్లికి చెందిన పురోహితుడు వుమ్మాడి శివకుమార్‌కు జాతీయ స్థాయి మహానంది అవార్డు ప్రదానం చేశారు. ఆదర్శ కళా నిలయం సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగ రాయ గాన సభ కళా మందిరంలో సోమవారం మహాసభ అధ్యక్షులు, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ చేరాల ప్రకాష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మహానంది జాతీయ స్థాయి అవార్డును టివి సీరియల్ నటీ నటులు దేవజ్ఞ శర్మ, పూర్ణిమ, జ్యోతి రెడ్డి, సత్యల చేతుల మీదుగా శివ కుమార్‌ను వీరశైవ పురోహిత రత్నతో సత్కరించి, మహానంది జ్ఞాపికతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందని, సమాజంలో చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి తనకు మహానంది అవార్డు రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు శివ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



**పెగడపల్లి, ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను హైదరబాద్‌లో నూతన సచివాలయంలో మంగళవారం రాష్ట్ర నాయకులు ఒరుగంటి రమణారావు, పోనుగంటి శ్రీనివాస్ రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పరిధిలో 22(1)(ఎ) నుండి (ఎఫ్), 22(2)(ఎ) అండ్ (బి), సిటి పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76 యాక్టు ఈనెలాఖరు వరకు అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. వివిధ కారణాలచే ర్యాలీలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి - కుందారపు లక్ష్మినారాయణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కుందారపు లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లోని అనంతారం, గోపాల్‌రావుపేట, లక్ష్మిపూర్, తిప్పన్నపేట, తదితర సెర్ప్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ల, నాణ్యత ప్రమాణాలు, పుస్తకాల నిర్వహణ, మౌలిక ఏర్పాట్లు తదితర అంశాలను కమిటీ వారితో, రైతులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున రైతులు ధాన్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, తడవకుండా ధాన్యాన్ని టార్పాలిన్స్‌తో కప్పి ఉంచుకోవాలని, కమిటీ వారు కూడా రైతులని అప్రమత్తం చేయాలని అన్నారు. జిల్లాలో 18 మండలాల్లో సెర్ప్ మహిళ సంఘాల ఆధ్వర్యంలో 145 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 60 కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 45000 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని అన్నారు. ఆయనతో పాటు జిల్లా డిపియం సుధం, వెంకటేష్, సర్పంచ్ చెరుకు జాన్, ఎపియం వోదెల గంగాధర్, విఓఏలు, విఓ సభ్యులు, రైతులు, కమిటీ సభ్యులు ఉన్నారు.

## ముత్తారం ఇన్‌ఛార్జి ఎంఇఓగా డి.లక్ష్మి

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల ఇన్‌ఛార్జి విద్యా శాఖ అధికారిగా డి.లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి ఆదేశాల మేరకు మంథనిలో ఇన్‌ఛార్జిగా ఎంఇఓగా పని చేస్తున్న డి.లక్ష్మిని ముత్తారం ఇన్‌ఛార్జి ఎంఇఓ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముత్తారంలో ఇన్‌ఛార్జి ఎంఇఓగా ప్రస్తుతం పని చేస్తున్న పల్లె పాటి సంపత్ రావు రామగుండం ఇన్‌ఛార్జిగా ఎంఇఓగా బాధ్యతలు చేపట్టగా, ఆయన స్థానంలో ముత్తారం ఇన్‌చార్జి ఎంఇఓగా డి.లక్ష్మిని నియమించారు. త్వరలో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

# రామగుండం కార్పొరేషన్‌లో 13వ సాధారణ సమావేశం

**- జనగామ రామగుండం కార్పొరేషన్‌గా మార్చాలని ప్రతిపాదన**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశంలో మంగళవారం 13వ సాధారణ సమావేశం జరిగింది. మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త భవనాలకు ఆస్తి మదింపు చేసి మున్సిపల్ ఆదాయం పెంపొందించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. నగర పరిధిలో అనేక కొత్త నిర్మాణాలు వస్తున్నందున అన్నింటిని పను న పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ గదులను కూడా వేలం పాట నిర్వహించి అప్పగించాలని రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. కొత్త అధికారుల రాక ఇంజనీరింగ్ విభాగం పరిపుష్టం అయినందున అభివృద్ధి పనులలో వేగం మరింత పెరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ నెల 8వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ వివిధ అభివృద్ధి పనుల ప్రారంభానికి రామగుండం విచ్చేస్తున్నందున పాలక వర్గం తరుపున ఘనంగా స్వాగతం పలుకుదామని అన్నారు. సిబ్బంది జీత భత్యాలు, వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ సున్నం, దోమల నివారణ కు రసాయనాలు తదితర నిర్వహణపరమైన అంశాకే ఈ కౌన్సిల్ సమావేశంలో ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి 5వ ఇంక్లయిన్ వరకు నిర్మిస్తున్న రోడ్డులో చిన్న వర్షానికే నీటుల నిలుస్తున్నాయని కార్పొరేటర్ మహంకాళి స్వామి దృష్టికి తేగా, మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ స్థల పరిశీల చేసి తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. కాగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎక్కువ భాగం జనగామ శివారు అయినందున చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ గ్రామానికి గుర్తింపు తెచ్చేలా మున్సిపల్ కార్పొరేషన్ పేరును జనగామ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మాణం చేయాలని జనగామ గ్రామానికి చెందిన కార్పొరేటర్లు కవితా సరోజిని, దాతు శ్రీనివాస్, వేగోలపు రమాదేవితోపాటు డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు ప్రతిపాదించారు. సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమీషనర్ సుమన్ రావు, డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, ఎస్ఇ చిన్నారావు, ఇఇ సుచరణ్, ఆర్ఓ రాయలింగు, సూపరింటెండెంట్ మనోహర్ తదితరులున్నారు.

# మిల్లర్ల కోతతో రైతుల కంట కన్నీరు

**- అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నీటి పాలయ్యిందని కన్నీరు మున్నీరు అవుతున్న రైతుల పట్ల ఏ మాత్రం కనికరం లేకుండా రైస్ మిల్లర్లు కోత పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా సహకార సంఘం ఉపాధ్యక్షులు, కన్నాల సింగల్ విండో అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ముద్దయిన ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బసంతనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నోటికాడికొచ్చిన ముద్ద అకాల వర్షాలకు చేతికి అందకుండా పోయిందని, వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన రైతులకు నష్టం జరిగిందని ఆయన అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలు ఒక వైపు ఉండగా, మరోవైపు రైతులను మిల్లర్లు నట్టేటా ముంచుతున్నారని అన్నారు. 40 కిలోల బస్తాకు తాలు, తూకం పేరుతో మూడు, నాలుగు కిలోల కోత విధిస్తున్నారని ఆయన ఆరోపించారు. మిల్లర్లందరూ కుమ్మక్కై రైతుల కడుపుకొడుతున్నారని ఆయన అన్నారు. మిల్లర్ల వ్యవహారంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. ఒకవైపు పెట్టుబడి సాయం చేస్తూ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంటే మిల్లర్లు మాత్రం రైతులను నట్టేట ముంచుతున్నారని ఆయన అన్నారు. నష్టపోయిన రైతులకు తలోచేయేసి చేయూత నివ్వాల్సిందిపోయి వారిని మరింత నష్టానికి గురి చేయడం మిల్లర్లకే చెల్లిందని ఆయన అన్నారు. మిల్లర్ల వ్యవహారాన్ని ప్రశ్నించిన రైతులకు అన్యాయం జరుగుతుందని జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి అన్నారు. మిల్లర్లు చేస్తున్న దోపిడీ విషయంలో జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ కలుగజేసుకోవాలని మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతు బాబు, రాష్ట్రంలోని అగ్ర శ్రేణి నాయకుల ఆశీస్సులు తనకుంటాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.



# జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు సీపీఆర్ శిక్షణ పొందాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు కార్డియో పల్మనరీ రెసిటేషన్ (సీపీఆర్) శిక్షణ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్డియో పల్మనరీ రెసిటేషన్, ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డిస్ట్రిబ్యూటర్ (ఏఈడీ) శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు తప్పనిసరిగా సీపీఆర్ శిక్షణ పొందాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలిత దేవి మాట్లాడుతూ .. మే 2 నుండి ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణకు మున్సిపల్ సిబ్బంది 65 మంది హాజరై శిక్షణ తీసుకున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, శిక్షకులు డాక్టర్ నాగేశ్వర్, సీ.హెచ్.రంగారెడ్డి, ఎన్సీడీ పీవో డా.సుజాత తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ పౌరునికి పంపిణీ చేయాలి

**- జిల్లా కలెక్టర్‌కు ధర్మ సమాజ్ పార్టీ నేతల వినతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ ఒక్క పౌరునికి పంపిణీ చేయాలని కలెక్టర్ విన్నవిస్తూ కలెక్టరేట్ పరిపాలన అధికారి కెవై.ప్రసాద్‌కు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహరాజ్, కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహరాజ్‌లు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అణగారిన వర్గాల విముక్తి దిశగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సిద్ధాంత భూమికతో బహుజన రాజ్యాధికారం కోసమే డాక్టర్ విశారదన్ మహారాజ్ ధర్మ సమాజ్ పార్టీని స్థాపించారని వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి బిడ్డలను చదువుకోనిస్తే నేడు వాళుల ఇప్పటికే అమెరికాలో చక్రం తిప్పే వారని అన్నారు. సిఎం కెసిఆర్ కుల, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కూలీలుగా బహుజన బిడ్డలు రక్తాలు ధారబోస్తుంటే ఇక్కడ దొరలు పాలన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తెలంగాణ గడ్డపై నుంచి మొదలు పెట్టి అన్ని రాష్ట్రాల్లో తమ పార్టీని విస్తరిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అన్ని నియోజక వర్గాల్లోనూ డిఎస్‌పి పోటీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కండె రవీందర్, ఆవునూరి సతీష్, ఎదుల్ల శంకరయ్య, శనిగరం క్రిష్ణ, శనిగరం రాము, రామంచ సదయ్య, కాదాసి రమేష్, సురేష్, సాయి తదితరులున్నారు.



# కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**- నష్టపోయిన ప్రతి పంటలకు పరిహారం చెల్లిస్తాం**
**- అన్నదాతలు అధైర్యపడవద్దు .. అండగా ఉంటాం**
**- తేమశాతం 17 నుండి 20 వరకు సడలించాలని ఎఫ్‌సిఐకు విజ్ఞప్తి చేశాం**
**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్, ప్రభాతవార్త :** వందేళ్ళ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షం కురిసిందని, పంట చేతికి అందే సమయంలో ఎప్పుడు అకాల వర్షాలు పడ్డ 10 నుండి 20 శాతం మాత్రమే పంట నష్టపోయేదని, కానీ మొదటి సారి వందకు వంద శాతం పూర్తిగా పెట్టిన ప్రతి పంట నష్టపోయారని, అందుకే ప్రతి ఎకరాన్ని పరిహారం నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలులో ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా వేగవంతంగా కొనుగోలు చేయడం జరుగుతుందని, రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ దుర్శేడ్, గోపాల్‌పూర్ గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను, కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని మంత్రి గంగుల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. చేతికి వచ్చిన పంట నేలపాలవ్వడం బాధాకరమని, కొనుగోలు కేంద్రానికి వచ్చి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. అకాల వర్షానికి ఇప్పటికే పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10వేలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించి ప్రకటించడం జరిగిందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెడితే తేమ శాతం 20 వరకు వస్తే దానిని కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రానికి రాకుండా పొలంలోనే పంట నష్టపోయిన వారికి ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకుంటుందని, అన్నదాతలు అధైర్యపడవద్దని విజ్ఞప్తి చేశారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తొందరగా ఎండే పరిస్థితి లేకపోవడంతో తేమ శాతం 17 నుండి 20 వరకు సడలించాలని ఎఫ్‌సిఐ వారికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. కరీంనగర్ జిల్లాతో పాటు ఎక్కడ బాయిల్డ్ రైస్ మిల్లులకు అవసరం ఉంటాయో అక్కడికి తడిసిన ధాన్యాన్ని పంపించాలని ఆయన జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించడం జరిగిందని అన్నారు. అన్నదాతలను ఆదుకోవడమే మా అంతిమ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 5వేల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, సుమారు 7 లక్షల 51వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే 1350 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఈ వారంలో కొనుగోలు వేగవంతం అవుతుందని అన్నారు. గతంలో ఏప్రిల్ నెలాఖరు వరకు 3లక్షల 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం 7లక్షల 51వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎఫ్‌సిఐ కొనుగోలు కేంద్రాలను 15వ తేదీ నుండి ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయగా, ముఖ్యమంత్రి కేసిఆర్ దానికంటే ఐదు రోజుల ముందు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించి ప్రారంభించడం జరిగిందని అన్నారు. ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం వలన కొంతమంది రైతులను కాపాడగలిగామన్నారు.





# అన్నదాతలు ఆందోళనకు గురికావద్దు

- జడ్పీటీసీ పుల్కం అనురాధ నర్సయ్య
- గంగాధర సింగిల్ విండో చైర్మెన్ దూలం బాలాగౌడ్

గంగాధర ప్రభాతవార్త: అకా వర్షంతో ధాన్యం తడిసిన దానిని కొనుగోలు చేయడంతో పాటు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చేస్తామని జడ్పీటీసీ పుల్కం అనురాధ నర్సయ్య, గంగాధర సింగిల్ విండో చైర్మెన్ దూలం బాలాగౌడ్ అన్నారు. గంగాధర వ్యవసాయ మార్కెట్‌లోతడిసిన ధాన్యాన్ని మంగళవారం పరిశీలించారు. పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడానికి అధికారులు గ్రామాల్లో సర్వే చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. కేంద్రాల్లో తడిసిన రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మంత్రిగంగుల కమలాకర్ ఇప్పటికే ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ లోకిని ఎల్లయ్య, వైస్ చైర్మెన్ సామంతుల శ్రీనివాస్, సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, డైరెక్టర్లు దొమకొండ మల్లయ్య, నల్ల నరోత్తం రెడ్డి, పానుగంటి సత్యం, గాలిపెల్లి శ్రీనివాస్, నాయకులు పెంచాల చందు, రైతులు ఉన్నారు.



## హమాలీలకు కార్మికులు దుస్తులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



గంగాధర ప్రభాతవార్త: కార్మిక దినోత్సవం పురస్కరించుకుని గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలకు కూలీలకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం దుస్తులను పంపిణీచేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని , ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాద నర్సయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, వైస్ చైర్మెన్ సామంతుల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ దూలం బాలాగౌడ్, సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, డైరెక్టర్లు దొమకొండమల్లయ్య, నరోత్తం రెడ్డి, పానుగంటి సత్యం, గాలిపెల్లి శ్రీనివాస్, నాయకులు పెంచాల చందు, రైతులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సంఘ సభ్యులకు అవగాహన సదస్సు




రామడుగు ప్రభాతవార్త: రెండవ విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం లబ్ధిదారులకు అవగాహన సదస్సు మంగళవారం మండల కేంద్రంలోని కుర్మ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య పశు సంవర్ధకశాఖ అధికారి డా. బండారి నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు తనవంతు వాటా ధనం రూ. 43750/- చెల్లించి సంబంధిత ద్రువపత్రాలు పశు వైద్యధికారికి అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ఆదేశాల మేరకు ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారితో కూడిన టీమ్ ని నియమించడం జరిగిందని ఇందులో పశు వైద్య అధికారులు ఎవరు ఉండరని తెలిపారు. జిల్లా అధికారితో కూడి టీమ్ లబ్దిదారులను తమవెంట తీసుకుని గొర్రెలు లభించే ప్రాంతాలకు తీసుకెళ్లి లబ్దిదారులకు నచ్చిన గొర్రెలు ఇప్పించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల, జగన్‌మోహన్ గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పూరెల్లగోపాల్‌గౌడ్, రామడుగు పశు వైద్యధికారి అనిల్‌కుమార్, వేదిర వైద్యాధికారి మనోహర్ కురుమ సంఘం అధ్యక్షులు కదారి రాయుడు, మాజీ అధ్యక్షులు కదారి వీరయ్య, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌కు నివాళులు



రామడుగు ప్రభాతవార్త: మల్యాల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ రోడ్డుప్రమాదంలో గాయపడి మృతి చెందిన వేదశ్రీ కానిస్టేబుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక పోలీసులు నివాళులుఅర్పించారు. వేదశ్రీ గతంలో రామడుగు పోలీస్‌స్టేషన్‌లో రెండు సంవత్సరాలు పనిచేసిన సమయంలో ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉండి సేవలందించటం జరిగిందని తోటి సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంజయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళకు ఆపద్బాందవులు ఫౌండేషన్ చేయూత



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన పల్లె రమ్య జీవనోపాధి కోసం ఆపద్బాందవులు ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రమ్యకి కుట్టుమిషన్ నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రమ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలిసిన వెంటనే తమ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి వారికి సహకారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ సభ్యులు దత్తు హాజరై నిరుపేద కుటుంబానికి చెందిన రమ్యకి సహాయం చాలా సంతోషంగా ఉందని ఇప్పటి వరకు ఫౌండేషన్ ద్వారా 4000 కుటుంబాలు లబ్ది పొందాయని రాబోయే రోజుల్లో ఫౌండేషన్ తరుపున ఇంకా చాలా మందికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూగూరు వంశీకృష్ణ, సర్పంచ్ జాడి లక్ష్మి రాజమల్లు, ఎంపిటిసి జవ్వాజి హరీష్, ఉపసర్పంచ్ ఖచ్చు లింగయ్య, తోటు మురళి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ రాజు, సుదగోని శంకరయ్య, రుద్రవేణి జితేందర్, కారోబార్ గుంట అజయ్, పెంటి రాజమౌళి, చిట్కూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వెదిరలో ఎల్లమ్మ పట్నాల వేడుకలు



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని వెదిర గ్రామంలో గౌడ కులస్తుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో భాగంగా బుధవారం సంఘం సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి జోగు ఎత్తారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ మేరకు గంగాధర మండలంలోని బూర్గుపల్లిలో గల ఎమ్మెల్యే నివాసం లో 12 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్లుతో నిరుపేదలకు లబ్దిచేకురుతుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కర్ర సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎల్ఒసి

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి ప్రభాతవార్త: నిరుపేదలకు ఎల్ఒసి అండగా నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి మండల కేంద్రానికి చెందిన సిహెచ్ అంజలి బేబి అనారోగ్యంతో బాదపడుతుండగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను ఆశ్రయించారు. ఆయన వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నీకు బాసటగా నేనున్నాననిభరోసా కల్పించి వైద్య ఖర్చుల కోసం రెండు లక్షల యాభైవేల రూపాయల ఎల్ఓసినిఅందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిల్ ఫోరం అద్యక్షులు మాదారి శ్రీనివాస్, పట్టణశాఖ బిఆర్ఎస్అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోపలువురి చేరిక



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర మనుమయ సంఘం సభ్యులు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే నివాసంలో శాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గౌరవ అద్యక్షులు సత్యనారాయణ, అద్యక్షులు వెంకటస్వామి, ఉపాధ్యాక్షులు మంతెన లక్ష్మణ్‌చారి, ప్రధాన కార్యదర్శి ఉదారం వేణు, కార్యదర్శి ఉదారం సుధాకర్, కోశాధికారి మంతెన వేణు, సభ్యులు ఉదారం నాగభూషణం, చంద్రమౌళి, పుసాల దక్షిణమూర్తి, పోచారం రాజయ్య, బుధవారం కనకచారి, తిరుపతిచారి, శ్రీనివాస్, నాంపెల్లి అంజమ్మ, వెంకటచారి, పుసాల శంకరయ్య, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గుమ్లాపూర్ సర్పంచ్ అప్పిడిసౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు వెల్మ రఘుపతిరెడ్డి, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అద్యక్షులు ముద్దం కుమార్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్‌బీసవేణి రాజశేఖర్ గౌడ్, మదిర రాజమౌళి, కనకం శ్రీనివాస్, గుమ్ముల సత్యం, కాసవేని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలు కాదు... రైతులను ఆదుకోండి

**- అప్ కీ బార్ కిసాన్ సర్కారు మాట దేవుడెరుగు**
**- ప్రభుత్వం స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు**

పాలకుర్తి, ప్రభాతవార్త.



అకాల వర్షాలతో ఒకవైపు రైతులు నిండా మునిగి అలమటిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ పాలకులు ఆత్మీయ సమ్మేళనాల పేరుతోపండుగ చేసుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆరోపించారు. చేతికందొచ్చిన పంట నీటి పాలై రైతులు కన్నీరు మున్నీరవుతుంటే పాలకులు ఒక్కరూ రైతుల పక్షాన లేరని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న రైతులను ఏ మాత్రం పట్టించుకోకుండా అప్ కీ బార్ కిసాన్ సర్కారు అంటూ ఢిల్లీ బాట పడుతున్న ముఖ్యమంత్రి రైతుల బాధలను పట్టించుకోవాలని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. మండలంలోని బసంతనగర్ ప్రెస్ భవన్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అప్ కీ బార్ కిసాన్ సర్కారు మాట దేవుడెరుగు ఇప్పుడైతే రాష్ట్రంలో నష్టపోయిన రైతన్నలకు అండగా నిలవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగావడగళ్ల వాన వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి అప్పులు తీసుకు వచ్చి సాగు చేశారని ఆయన అన్నారు. ధాన్యం చేతికొస్తే రెండు రూపాయలు వస్తాయని రైతులు ఆశపడితే వారి ఆశలు అడియాశలయ్యాయని, రైతుల కంట ప్రస్తుతం కన్నీరు కాదు... రక్తం కారుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి మీనామేషాలు లేకుండా, కోత విధించకుండా కొనుగోలు చేయాలని, లేని పక్షంలో పది రోజుల్లో రైతుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన అన్నారు. అపార నష్టానికి పాలకులు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కల్లాలకు చేరుకున్న ధాన్యాన్ని సకాలంలో అధికారులు కొనలేదని, కాబట్టే రైతులు నష్టపోయారని అన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి ప్రభుత్వం తీసుకు వచి ్చందని ఆయన ఆరోపించారు. పండించిన పంటకు భద్రత లేదని ఆయన దుయ్యబట్టారు. కల్లాలకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి రైతులకు టార్పాలిన్స్ కరువయ్యాయని, ధాన్యం ఆరబోసుకునేందుకు ఫ్లాట్ ఫారంలు లేకపోవడం వల్ల నీటిలో తడిసిపోయాయని ఆయన అన్నారు. మిల్లర్లు ఇష్టారాజ్యంగా సాగుతున్నారని, మిల్లర్ల ఆగడాలు అరికట్టాలని మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పాలకుర్తి మండల ఇన్‌ఛార్జి ముక్కెర శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్‌తోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తలారి శంకర్, ఉరిమెట్ల రాజలింగు, అన్నం క్రిష్ణపటేల్, వేల్పుల రాజ్‌కుమార్, నార మల్లయ్య, చిలగాని రాజేశం, షేర్ల కొమురయ్య, గద్దల మహేందర్ తదితర కాంగ్రెస్ నాయకులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో 90శాతం బొగ్గు ఉత్పత్తి

**- అకాల వర్షాలతో ఉత్పత్తికి కొంత ఆటంకం**
**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియా నుంచి ఏప్రిల్ నెలలో 90శాతం ఉత్పత్తి చేసినట్లు జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ఉత్పత్తికి కొంత ఆటంకం ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలను ఆయన వెల్లడించారు. ఏప్రిల్ నెలలో ఆర్జీ 1కు నిర్దేశించిన 3,86,600 టన్నుల లక్ష్యానికి గాను 3,48,206 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. గనుల వారిగా చూస్తే.. జిడికె 1, 3వ ఇంక్లయిన్ నుంచి 15,475 టన్నులతో 84శాతం, జిడికె 2, 2ఎ నుంచి 16,925 టన్నులతో 77శాతం, జిడికె 11వ గని నుంచి 61,420 టన్నులతో 86శాతం, జిడికె ఓసిపి 5 నుంచి 2,54,386 టన్నులతో 90శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో లక్ష్యాన్ని చేధించేలా అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో ఎస్ఓటూ జిఎం రాంమోహన్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏజంట్స్ చిలుక శ్రీనివాస్, బి.సైదులు, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, డిజిఎంలు లక్ష్మీ నారాయణ, ఆంజనేయులు, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, డిజిఎంలు మదన్ మోహన్, నవీన్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# అవినీతిలో అగ్రభాగాన చేర్చేందుకు పోటీపడుతున్నట్లుంది అధికారులు, ప్రజాప్రతినిధుల తీరు

**- సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాను రాను రాష్ట్రంలో రామగుండం నగర పాలక సంస్థ అవినీతిలో అగ్రభాగాన చేర్చేందుకు కొంత మంది అధికారులు, ప్రజాప్రతినిధులు పోటీ పడుతున్నట్లు ఉందని సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఒక ప్రకటనలో ఎద్దేవ చేశారు. మొన్నటి వరకు టిఎస్ అగ్రోస్‌కు సంబంధించి వాహనాలు లేకున్నా బిల్లులు చెల్లించి మర్చిపోయిన అధికారులు, ఇప్పుడేమో అధికారులు లేకున్నా అద్దె కార్లు నడవకున్నా బిల్లులు మాత్రం చెల్లిస్తున్నారని, ఇది ఎక్కడ వింత అని ఆయన ప్రభుత్వ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని అధికారుల పేరున అద్దె కార్లు నడిపిస్తున్నామంటూ బిల్లుల రూపొం దించడం విడ్డూరంగా ఉందని, మున్సిపల్ వాహనాల్లో తిరుగుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నెల నెలా పెట్రోల్ అలవెన్స్ పొందడం ఏమిటని ప్రశ్నించారు. నగర పాలక సంస్థలో 12 కార్లను అద్దెకు తీసుకొని వివిధ విభాగాల అధికారులు ఉపయోగిస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారని, ఒక్కొ వాహనానికి నెలకు రూ.33వేల చొప్పున 12 వాహనాలకు రూ.3.96లక్షలు చెల్లిస్తున్నారని, ఈ 12



వాహనాలకు ఏప్రిల్, మే నెలలు బిల్లులు రూ.7.92లక్షలు చెల్లించాలని ఏజెండాలో పొందుపరచడం ఏంటని ఆయన తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. బల్దియా బిల్లులు చెల్లిస్తున్న వాహనాలను కొందరు పర్సనల్ టూర్లకు ఉపయోగిస్తున్నారని అనేక ఆరోపణలు కూడా వస్తున్నాయని, వీటిపై విజిలెన్స్ విచారణ చేపట్టి ప్రజాధనం కాపాడాలని నగర పాలక సంస్థ కమీషనర్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్‌ను సిపిఐ కోరుతూ, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇటీవల దళిత రత్న అవార్డు అందుకున్న కాంపల్లి సతీష్‌ను మంగళవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ కౌన్సెలర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జహీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డు గ్రహిత కాంపల్లి సతీష్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అవార్డు అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు, అధ్యాపకులు కలంధర్ బాషా, యూనివర్శిటీ కో ఆర్డినేటర్ రాజేష్, సుబ్బారావు, గడ్డం శ్యాం, జెట్టి రాము, సందీప్, కిరణ్, రామక్రిష్ణ, యాట ప్రసాద్, మాతంగి శ్రీధర్, సాగర్, సుద్దాల శ్రీను, శశికళ, ఉష, గజేందర్, కోటేశ్వర్ రావు తదితరులున్నారు.

# పదవీ విరమణ పొందిన ఎన్విరాన్మెంట్ అధికారికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందిన సింగరేణి ఆర్జీ 3 ఎన్విరాన్మెంట్ అధికారి ఎండి.షఫీని మంగళవారం ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కపి ్ప, పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్విరాన్మెంట్ విభాగంలో సింగరేణికి అందించిన సేవలను కొనియాడుతూ, శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాల నడుమ గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్, మెనేజర్ శరవణన్, ఇంజనీర్, ఆఫీస్ స్టాఫ్, కార్మికులు పాల్గొన్నారు.




# జాతీయ బిసి సంక్షేమ సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులుగా గుండారపు శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



జాతీయ బిసి సంక్షేమ సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా గుండా రపు శ్రీనివాస్ నియమి తుల య్యారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ గుండారపు శ్రీనివాస్‌ను నియమిస్తూ మంగళవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. బిసిల సమస్యల పట్ల సరైన అవగాహన సంఘంపై చిత్తశుద్ధి గల శ్రీనివాస్‌కు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కష్ణ సూచన మేరకు ఈ నియామకం చేసినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు. నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్, జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, రామగుండం నియోజక వర్గ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింజమూరి సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశ్రమ పిల్లలకు పండ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు బిఎన్.రమేష్ కుమార్ జన్మదినం సందర్భంగా జిల్లా అధ్యక్షులు కన్నూరి ధర్మేందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీనగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో వేడుకలను నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆశ్రమపిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు చిలుముల సంతోష్ కుమార్, ఎంఎస్ఎఫ్ కార్పొరేషన్ కన్వీనర్ సోమిడి శ్రీనాథ్, రామగుండం ఇన్‌ఛార్జి ఇంకోలా భద్రయ్య తదితరులున్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేయాలని కాంగ్రెస్ నాయకుల ధర్నా

రామగిరి - ప్రభాతవార్త



ఆకాలవర్షానికి తడిసిపోయిన వరిధాన్యాన్ని ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలోని ప్రధానరహదారిపైన కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ యక్షుడు తోట చంద్రయ్య ఆద్వర యంలో నిర్వహించిన ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయాయని దాన్యాన్ని ఆరబెట్ ్టన మాయిచ్చర్ వచ్చినా అధికారులు కస్టర్లు, మిల్లర్లు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో వడ్లను కొనుగోలు చేయటం లేదన్నారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయల్సిన సిబ్బంది మాయిచ్చర్ కోసం రైతుల ధాన్యాన్ని రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే ఉంచుతున్నారని ఆయన అన్నారు. రైతులకు న్యాయం జరగని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పోరాటానికి సిద్దంగా ఉన్నామని ఆయన అన్నారు. ఇప్పటికైన అధికారులు తడిసి వడ్లకు ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గం యూత్ అద్యక్షుడు బర్ల శ్రీనివాస్, కల్వచర్ల ఎంపిటిసి కొట్టె సందీప్, మాజీ ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, కన్నూరి శ్రీనివాస్, రవీందర్, శ్రీధర్, రేండ్ల కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# నాటు సారాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్**

జమ్మికుంట, ప్రభాత వార్త: నాటు సారాయిని విక్రయిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. జమ్మికుంట ఎక్సైజ్ పోలీసులు రోజువారి విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కోరపల్లి రోడ్డులో గల తాళ్ళపల్లి భాగ్యలక్ష్మి నాటు సారా విక్రయిస్తుండగా జమ్మికుంట ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే.... మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఏరియాలో నివాసముంటున్న తాళ్ళపల్లి భాగ్యలక్ష్మి శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామం నుండి గత కొంత కాలంగా నాటుసారా తయిని తీసుకుని వచ్చి మున్సిపల్ పరిధిలో విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని, దీనిపై నిఘా వేసి తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం రోజు భాగ్యలక్ష్మి నివాసంలో రెండు లీటర్ల నాటు సారాయిని విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎవరైనా ఇక మీదట నాటుసారాయిని తయారు



చేసిన రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు చేపడతామని వారిపై పిడి యాక్ట్ చట్టం కింద కేసు నమోదు చేసి లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తామని వారు అన్నారు. ఈ తనిఖీలో ఎక్సైజ్ ఎస్ఐ కబీర్ దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, మహిళ కానిస్టేబుల్స్ మౌనిక, శైలజ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం




మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన జమున అనే మహిళ అనారోగ్యంతో బాధపడగా, వైద్యానికి డబ్బులు లేక లేకపోవడంతో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే రవి శంకర్ ఆమెకు వైద్య ఖర్చు నిమిత్తం ప్రభుత్వం నుండి ఒక లక్ష విలువ చేసే ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు మహిళ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రవి శంకర్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ గొడుగు కుమారస్వామి, కొండగట్టు మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య లు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి అగ్గిపెట్టెలో బంగారు చీరను బహూకరించిన నల్ల విజయ్



వేములవాడ, ప్రభాతవార్త : సిరిసిల్లకు చెందిన విజయ్ అనే ఓ భక్తుడు వేములవాడ శ్రీరాజరాజేశ్వరీదేవి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టేలా రెండు గ్రాముల బరువు ఉండేలా బంగారంతో చీరను నేశారు. మంగళశారం అమ్మవారిని దర్శించుకొని చీరను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రతాప నవీన్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రగిరి శరత్ ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న వేములవాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హేమలత




వేములవాడ, ప్రభాతవార్త : ఏములవాడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నూతనంగా బదిలీపై వచ్చిన ఎం.హేమలత మంగళవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక మెజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్ హైదరాబాద్ కూకట్‌పల్లి కోర్టుకు బదిలీ కాగా వారి స్థానంలో ఫుల్ అడిషన్ జూనియర్ సివిల్ జడ్జి అండ్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.హేమలత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జికి ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ పిఆర్‌వో ఉపాధ్యాయుల చంద్రశేఖర్ శేషవస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందించారు.

## మోడ్రన్ దోబీగాట్లు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేను సత్కరించిన రజక సంఘం నేతలు



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడలో ఒక కోటి 35 లక్షలతో నిర్మాణం కానున్న మోడ్రన్ దోబీఘాట్లు మంజూరీకి కృషిచేసిన వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును స్థానిక రజక సంఘం నేతలు మంగళవారం ఘనంగా సత్కరించారు. సిరిసిల్లలో మోడ్రన్ దోబీఘాట్ల అవగాహన కొరకు ప్రారంభమైన కార్యక్రమానికి రజక సంఘం సోదరులు వెళ్లి యంత్రాల పనితీరును పరిశీలించి మెళకువలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, నాయకులు రామతీర్థపు రాజు, రజక సంఘం అధ్యక్షులు చింతలతాడెం దేవయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డంపుయార్డును తరలించి ప్రజల ప్రాణాలు కాపాడండి

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని డంప్‌యార్డు జనావాసాల మధ్యలో ఉండటంతో దాని నుండి వెలువడే దుర్వాసనతో ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని ప్రజల ఆరోగ్యం నేపథ్య ంలో తక్షణమే డంపుయార్డు ను మరోచోటికి తరలించాలని కోరుతూ మంగళవారం ఆర్డీవో వీరబ్రహ్మచారికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు మాతాశిశు ఆసుపత్రి ముందు ఉండటంతో పాటు దీనికి దగ్గరలో రెండు పాఠశాలలు ఉండటం మూలంగా విద్యార్థులు, ఆసుపత్రిలోని పేషెంట్లు దుర్వాసనతో ఇబ్బందుల పాలవుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రతిరోజు చెత్తకాల్చటంతో ఏర్పడే పొగమూలంగా ప్రధాన రహదారిపైన ఉండటంతో దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. అదేవిధంగా బొక్కలవాగు పక్కన డంపింగ్ యార్డు ఉండటం మూలంగా నీరుకూడ కలుషితమైపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, నూకల బానయ్య, జంజర్ల శేఖర్, తోకల మల్లేశ్, ఆర్ల నాగరాజు, ఎరుకల ప్రవీణ , మంథని రాకేశ్, దొరగొర్ల శ్రీనివాస్,కాసిపేట బాపు, కన్నబోయిన ఓదెలు, ఉరగొండ గణేష్ ముజీబ్, పెరుగు తేజ, గువ్వల ప్రశాంత్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 12 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలంలోని పలువురు బాధితులకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ మేరకు వివిధ గ్రామాలకు చెందిన 12 మందికి మూడు లక్షల విలువైన సీఎంఆర్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, కొండగట్టు మాజీ డైరెక్టర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలి




పెగడపల్లి , ప్రభాతవార్త: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీసి మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి వంశీ, కార్యదర్శులు ప్రేమలత, శంకర్, లావణ్య, పీటర్, పద్మ, మంజుల, హేమంత్, నిఖిల్ రెడ్డి, శ్రీకాంత్, రజని, ప్రవీన్, మధు, కారాబార్‌లు తదితరులు ఉన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల స్థానాల్లో ఇంచార్జీ అధికారులు..?

మల్యాల, ప్రభాత వార్త:
జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలన్న డిమాండ్ తో గత ఐదు రోజులుగా సమ్మె నిర్వహిస్తుండగా ఆయా గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లా కలెక్టర్లకు పంచాయతీ అధికారులను గ్రామాల్లో ఇంచార్జీ బాధ్యతలను అప్పగించే విషయమై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. పంచాయతీరాజ్ శాఖలోని ఎంపిడివో, ఎంపివో, సూపరింటెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుతో సహా పంచాయతీ కార్యదర్శుల స్థానంలో ఇంచార్జీ బాధ్యతలను అప్పగించే విధంగా కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు జిల్లా అధికారులు ఆయా మండలాల నుండి క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వివరాలను ఇప్పటికే రాబట్టుకుని, ఆయా గ్రామ పంచాయతీలకు ఇంచార్జీ బాధ్యతలను అప్పగించే ఏర్పాట్లలో ఉన్నట్లు తెలిసింది. మల్యాల లాంటి మేజర్ పంచాయతీలో ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఇంచార్జీ బాధ్యతలను అప్పగించేందుకు నివేదికలను సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు ఇప్పటికే ఐదు రోజులు గడిచినప్పటికి,



ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం, ఆపై ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం వీరిని ఆందోళనకు గురి చేస్తుంది. అయితే సర్పంచులు మాత్రం వీరి ఆందోళనకు కొందరు సంఘీభావం తెలుపుతూ ఇతర శాఖల ఇంచార్జీ అధికారులను అనుమతించమని కూడా నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

# దేవాదాయ శాఖ మంత్రికి హనుమాన్ పెద్ద జయంతి ఆహ్వాన పత్రిక అందజేత



మల్యాల, ప్రభాత వార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 12 నుండి 14 వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ మంగళవారం కొండగట్టు దేవస్థాన అధికారులు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు ఆలయ అధికారులు ట్రస్ట్ చైర్మన్ మారుతి, స్వామితో కలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఆహ్వాన పత్రికతో పాటు శ్రీ స్వామివారి శేషవస్త్రం ప్రసాదంను అందించి జయంతికి హాజరు కావాలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ట్రస్ట్ చైర్మన్ మారుతి, పెద్దన్నశర్మ ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి



జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 21వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బాలామృతం పంపిణీ చేశారు. చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు లేనటువంటి పిల్లలకు బాలామృతంను పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికాహారం అందించి వారు ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి సారంగం, దిడ్డి రాము, రావికంటి రాజ్ కుమార్, భోగం వెంకటేష్, సూపర్‌వైజర్ శిరీష, అంగన్‌వాడీ టీచర్ పొనగంటి కవిత తదితరులు పాల్గొన్నారు.

### – మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 15వ వార్డు కేశపురంలో మిరుపాల ప్రేమలత మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మృతురాలి పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల రమేష్, నాయకులు భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన కార్యదర్శులు



మల్యాల, ప్రభాత వార్త:
తమ డిమాండ్ల సాధనకై జూనియర్ పంచాయతీ, అవుట్ సోర్స్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐదవ రోజు మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అంతకు ముందు ఎంపిడివో కార్యాలయం నుండి తాము చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి అజయ్ రెడ్డి, అజేందర్ తో పాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# రెడ్ బకెట్ బిర్యానీ హౌజ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని గాంధీ చౌరస్తా వద్ద రెడ్ బకెట్ బిర్యానీ హౌజ్ ను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బిజెపి రాస్తారోకో



మల్యాల, ప్రభాత వార్త:
తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, అకాల వర్షాలు, వడగళ్ళ వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బిజెపి నాయకులు కరీంనగర్ – జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు మట్టిపాలు కాగా కేంద్రాలలో ధాన్యం మొలకెత్తుతుందని, ప్రభుత్వంకు చీమ కుట్టినట్టైన లేదని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతన్నని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రవణ్, కార్యదర్శి మల్లేశం, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, బలవంతపూర్ ఎంపిటిసి సంఘనీ రవి, బిజెపి నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్, కొక్కెర శ్రీనివాస్, రాజశేఖర్, చక్రం, నీలం రవి, రాములు, సాయి పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత పొదుపు వారోత్సవాలు విజయవంతం చేయాలి

### - ఎన్‌పిడిసిఎల్ జిల్లా ఎస్ఈ సత్యనారాయణ



మల్యాల, ప్రభాత వార్త:
ఎన్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 7 వరకు విద్యుత్ భద్రత పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా రైతులకు వినియోగదారులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించేందుకు విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్‌ను కూడా ఆవిష్కరించడం జరిగిందని, మండలాలలో విద్యుత్ అధికారులు విద్యుత్ పొదుపు వినియోగం ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవి, వర్షాకాలంలో కరెంటు లూస్ వైర్లు, స్తంభాలు ప్రమాదకార సంఘటనలపై సిబ్బందికి వెంటనే సమాచారం ఇవ్వాలని, ఇదే క్రమంలో ప్రజలు, రైతులు వినియోగదారులు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలి

### జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



పెగడపల్లి, ప్రభాతవార్త :
ఆకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎల్లాపూర్, రాజారాంపల్లి గ్రామంలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆకాల వర్షంతో ధాన్యం తడిసిపోయి రైతులు దయనీయ స్థితిలో ఉన్నారని, తేమ శాతం విసయంలో రైతులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కోనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు రాచకొండ రాజశేఖర్, రంగు మహేంధర్, శేఖర్, స్వామి, ఆరెల్లి లచ్చయ్య, అంజయ్య, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిఎఫ్ వర్క్ 2023 జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు

## : విఠపు బాలసుబ్రహ్మణ్యం

*నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త*

అఖిల భారత ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నాయకులు, యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర లాంఛనంగా ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తలెట్టిన నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ 2023 జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు లాంటిదని, మత మౌఢ్యం గల దేశాలలో మాదిరిగా పూర్వ ప్రాథమిక విద్య నుండి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు పూర్వకాలంలో ప్రాచీన భారతదేశంలో అవలంభించిన హిందూ వాదాన్ని చొప్పించాలని కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతుందని, దేశ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తూ ఇతర మతాల రాజుల చరిత్రను పుస్తకాల నుండి చెరిపి వేస్తున్నారని అందువల్ల రాబోయే తరాలకు వాస్తవాలు తెలియకుండా పోతాయని, ఇది జాతీయ సమైక్యతకు మంచిది కాదని తెలిపారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని, రామిరెడ్డి ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షే మానికి ఒక విధానం ఉండాలని కోరుకునే వాడన్నారు. వారి మేథస్సు నుండి పుట్టిన ఆలోచనే ఈ కుటుంబ సంక్షేమ నిధి కార్య క్రమమన్నారు. దీనిలో సంఘం లోని ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరి వివిధ కారణాల వలన మరణించిన సభ్యుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కుటుంబ సంక్షేమ నిధి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, సిహెచ్. దుర్గాభవాని, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, సంయుక్త, కృష్ణమూర్తి, మాణిక్‌రెడ్డి, రాజశేఖం రెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# భార్యాభర్తల మనస్పర్థలతో ఇరువురి మృతి

*నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త*

భార్యాభర్తల గొడవల మధ్య ఒకరు క్రిమిసంహారక మందు తాగి, మరొకరు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మంగళవారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ సీఐ రౌతు గోపి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 11వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన చల్ల సుదర్శన్(31) పట్టణంలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. గత సంవత్సరం తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన యువతితో వివాహమైంది. గత నెలలలో భార్యాభర్తల మధ్య తగాదాలు రావడంతో ఏప్రిల్ 1న అతని భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపం చెందిన సుదర్శన్ ఏప్రిల్ 11న క్రిమిసంహారక మందు సేవించాడు. చికిత్స నిమిత్తం అతడిని ఆసుపత్రికి తరలించగా సుదర్శన్ చికిత్స పొందుతూ మే 1వ తేదీన అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు లింగస్వామి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా అక్కలాయగూడెం ప్రాంతానికి చెందిన పసుపులేటి చిట్టయ్య(50) సంగారెడ్డిలోని రాజోల్ గ్రామపంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. వీరిరువురికి గత కొంత కాలం నుండి మనస్పర్థలు రావడంతో తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి పాప, బాబు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాధు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొనుగోలు కేంద్రానికి తాళం వేసిన రైతులు

*నాంపల్లి, మే 2 ప్రభాతవార్త*

నాంపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొద్ది రోజులుగా లారీలు రాలేదని, గన్ని బ్యాగులు లేవని రైతులు తీవ్ర ఆందోళన చెందగా జిల్లా ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించారు. ఆ సంతోషాన్ని రైతులకు దక్కకుండా హమాలీలు క్వింటాలుకు రైతులు హమాలీ ఖర్చులకు రూ. 52 చెల్లిస్తుండగా రైతులు చెల్లించే డబ్బు సరిపోవడం లేదని అదనంగా రూ. 2 వేల నుండి 5 వేలు వరకు చెల్లిస్తేనే వారి ధాన్యాన్ని తూకం వేస్తామంటూ హమాలీలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబ్బులు లేని రైతులు తమ వరి ధాన్యాన్ని తూకం వేయాలని హామీలను అడిగినా హమాలీలు పట్టించుకోలేదు. అదనపు డబ్బులు ఇచ్చిన రైతులకు చెందిన ధాన్యం తూకం వేస్తూ ఇవ్వని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారీలు ప్రవేశించి నిజమైన రైతులను నిలువునా ముంచుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం తీసుకువచ్చిన రైతులే క్రమం పాటించడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. హామాలీలు డబ్బులు ఇవ్వని రైతుల ధాన్యం తూకం వేయకపోడంతో వ్యవసాయ మార్కెట్ గేటుకు తాళం వేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ అంబటి ఆంజనేయులు కొనుగోలు కేంద్రానికి చేరుకుని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఈవో శ్రీరాములును క్రమపద్ధతిలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఆమె అధికారులకు సూచించారు. రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, రైతుల వద్ద నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# విఓఎల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన

*మాడ్గులపల్లి, మే 2 ప్రభాతవార్త*



తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విఓఎలు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె 17 రోజులకు చేరింది. మంగళవారం సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి సంపూర్ణ మద్ధతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. విఓఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమెృకు సిఐటియు సంపూర్ణ మద్ధతునిస్తోందన్నారు. విఓలతో కలిసి మోకాళ్లపై నిలబడి చెవులో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. విఓఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఎల సంఘం అధ్యక్షురాలు జిల్లా పుష్ప, దానియేలు పద్మ, యాదమ్మ, సంతోషి రేణుక, విష్ణుమూర్తి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీల కార్యదర్శుల సమ్మెకు వైస్ ఎంపిపి మద్ధతు

*వేములపల్లి, మే 2 ప్రభాతవార్త*




తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మె మంగళవారం నాటికి ఐదోరోజుకు చేరింది. జూనియర్ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మెకు వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని సంఘీభావం ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో హరితహారం పల్లె ప్రకృతి వనాలు స్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల నిర్మాణంలో వన నర్సరీల ఏర్పాటులో సీనియర్ పంచాయితీ కార్యదర్శులతో పాటు పనిచేసిన ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమ్మె కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పూర్తి బాధ్యతలు పంచాయితీ కార్యదర్శులు మాత్రమే చేయడం జరిగిందన్నారు. పంచాయితీ కార్యదర్శులను గుర్తించి రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే

*వేములపల్లి, మే 2 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం రావుల పెంట గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ సంఘం అధ్యక్షులు పురుషోత్వం జెండా ఆవిష్కరించి అమర వీరులకు జోహార్లు అర్పించిన అనంతరం యూనియన్ సభ్యులు ట్రాక్టర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమదోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ వేసిన ముందగే మేడే అన్నారు. ఈకార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు సర్దార్ సైదులు, శీలం వెంకన్న, పల్లె దుర్గయ్య, పల్లె గోవర్ధన్, గుర్రం జీవన్‌రెడ్డి, పిట్టల నవీన్‌తోపాటు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపిన గుర్రం సత్యం

*మునుగోడు, మే 2 ప్రభాతవార్త*



సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు సక్రమంగా నిర్వహించి పచ్చని పారిశుద్య గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచ్‌లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా కీలకభూమిక పోషించారని, వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

*చిట్యాల రూరల్, మే 2 ప్రభాతవార్త*

చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా అధికారి మహ్మద్ మహబూబ్, జిల్లా కార్యదర్శి ఇమాం కరీం సహకారంతో ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. ఈ నెల 31 వరకు నిర్వహించనున్న శిక్షణా శిబిరాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ శిక్షకుడు ఓర్సు విజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, విద్యా కమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, నూతి వెంకటేష్, మోర ధనుంజయ్, పున్న విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# హరితహారంలో మండలాన్ని అగ్రగామిలో నిలపాలి

## ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఇరిగేషన్ శాఖ పరిధిలో గల అనువైన ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి రానున్న హరితహారం కార్యక్రమం క్రింద బ్లాక్ ప్లాంటేషన్, లీనియర్ ప్లాంటేషన్ చేపట్టుటకు గాను ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు పంపుటకు గాను మంగళవారం రోజున మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు సమర్పించిన ప్రతిపాదనలు సమీక్షిస్తూ, చిగురుమామిడి మండలంను రానున్న హరితహారం కార్యక్రమంలో అగ్రగామిగా నిలపాలని, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సూచనల మేరకు అవసరమైన నిధుల కేటాయింపు చేసి అభివృద్ధికి దోహదపడగలమని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ఎం నర్సయ్య, పి ప్రశాంత్, టి చైతన్య నీటిపారుదల శాఖ



డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు మహ్మద్ అజీజ్, కే రాకేష్, జె మహేందర్, ఎన్ సుధీర్, ఈజీఎస్ ఈసీ రాజయ్య, వివిధ గ్రామాల ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌ను పరిశీలించిన అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట, ఖమ్మంపల్లి, ఇప్పల్లపల్లి గ్రామాల్లోని ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌ను అధికారులు మంగళవారం పరిశీలించారు. ఎస్ఆర్ఎస్‌పి కాలువలకు ఇరువైపులా ఉపాధి హామీలో మొక్కలు నాటేందుకు ఎస్ఆర్ఎస్‌పి అధికారులు, ఇరిగేషన్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ భూములను సర్వే చేసి త్వరలో మొక్కలు నాటనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీధర్, ఎస్ఆర్ఎస్‌పి డిఇ రాజేంద్ర నాథ్, ఎఇలు రఫీ, సమీర్, ఎంపిడిఓ వేణు మాధవ్, ఎపీవో దయామణి, జెఈ రాజేశం, టిఎ ఓంకార్ తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన నాగులపల్లి రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన కుంచేపు నరేష్ క్యాన్సర్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.

**పట్టణంలో 12వ వార్డులో.....**

జగిత్యాల పట్టణ 12వ వార్డు ఉప్పరపేటకి చెందిన కటారి రజింత్‌రావు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,వార్డుకి చెందిన రాయిల్ల గంగాధర్,ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేక పవన్,నాయకులు రాజేశ్వర్‌రావు,ఉదయ్,ఉప్పరి రెడ్డి,యాదగిరి,భగవంతరావు,సుధాకర్‌రావు,వేణుగోపాల్‌రావు,గంగాధర్,రమేష్,క్రాంతి,సృజయ్,తదితరులు ఉన్నారు.

**జగిత్యాల పట్టణంలోని 17వ వార్డులో....**

జగిత్యాల పట్టణ 17వ వార్డుకి చెందిన సిరికొండ శైలేందర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు కౌన్సిలర్‌లు పద్మసింగారావు,పిట్ట ధర్మరాజు,ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు,పట్టణ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్‌రావు,నాయకులు లింగారెడ్డి,తదితరులు ఉన్నారు.

**లక్ష్మీపూర్ గ్రామంలో.....**

జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామ రైతు బంధు సమితి సభ్యులు పురిపాటి రాజిరెడ్డి తండ్రి ముత్యపు రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట సర్పంచ్‌లు చెరుకు జాన్,స్వప్న



రాజేందర్‌రెడ్డి,ఆత్మ చైర్మన్ ఏలేటి రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి,చంద్రరెడ్డి,రాజేష్,గర్వందుల గంగన్న,తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల పట్టణంలో.....**

రిటైర్డ్ ఎక్సైజ్ ఉద్యోగి సలీంబాయ్ అత్తమ్మ ఆర్టీసి ఉద్యోగి తహీర్ తల్లి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,యూత్ అధ్యక్షులు క్రతోజ్ గిరి,రవి శంకర్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,జావిద్,షోయబ్ ఉల్ హక్,రజీజావిద్,నాజిమ్ నాయకులు తదితరులు ఉన్నారు.

**పట్టణంలోని 33వ వార్డులో.....**

జగిత్యాల పట్టణ 33వ వార్డుకి చెందిన అత్తినేని చిన్న ఓంకార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట డిఎమ్ఎచ్‌వో శ్రీధర్,కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,యూత్ అధ్యక్షులు క్రతోజ్ గిరి,జగిత్యాల మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,రిటైర్డ్ డిటి,పట్టణ పార్టీ అధికార ప్రతినిధి గంగరాజం,రవిశంకర్,రెడ్డి,ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన పారుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పారుపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎల్లన్నతోపాటు తిరుపతి, రవీందర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూరాకుల ఓదెలు, పప్పు చంద్రమౌళి, నాయకులు కన్నూరి ఓదెలు, సదానందం, శ్రీనివాస్, రాజు, మధూకర్ తదితరులున్నారు.

# సంచులు, టీ షర్ట్స్ పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి, కనగర్తి గ్రామాల్లో హమాలీ, గౌడ కార్మిక సోదరులు, ఉపాధి హామీ కూలీ పని చేసే వారికి బట్ట సంచులు, టీ షర్ట్‌లు కావాలని కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించి కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య ద్వారా మంగళవారం అందజేశారు. అడగగానే స్పందించి బట్ట సంచులు, టీ షర్ట్‌లను పంపించిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్లా నాయకులు బింగి రాజు, అమరగాని శ్రీనివాస్ గౌడ్, జెట్టి సతీష్, ఉప సర్పంచ్ అశోక్, సతీష్, రాములు, హమాలీ సంఘం అధ్యక్షులు కీర్తి శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు కొలిపాక స్వామి, బొల్లం అంతయ్య, కొలిపాక పోచాలు, గుర్రం వెంకటేష్, కలవేని స్వామి, వేల్పుల రాయమల్లు తదితరులున్నారు.

# లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంథని - ప్రభాతవార్త



వివిధ అనారోగ్యం కారణంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు క్యాంపు కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ లబ్దిదారులకు అందించారు. ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కులను అందించారు. వీరిలో శ్రీరాంనగర్‌కు చెందిన శివకోటికి రూ.49,000, సూరయ్యపల్లికి చెందిన సువర్ణకు రూ.8,000, మంథని కి చెందిన సింధుకు రూ.17,000ల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భండారి ప్రసాద్, ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, దొనగోర్ల శ్రీనివాస్, ముజీబ్, పెరుగు తేజ, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

**- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని 14వ వార్డులో 6.8లక్షల్లో నిర్మిస్తున్న మూడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రెండు సిసి డ్రైనేజీ, ఒక సిసి రోడ్డు నిర్మాణం పనులను మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి వార్డు కౌన్సిలర్ షేక్ షాహీదా సాబీర్ ఖాన్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌన్సిల్ ఆమోదంతో పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేసి స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎఈ సతీష్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు అండగా ఉంటాం



**వీర్నపల్లి, ప్రభాతవార్త :** అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుల కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి కేటీఆర్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రానికి చెందిన గంగాధరి కుమార్ వరి పంటను చూశారు. అంతకు ముందు తవుటు కోటి, చొప్పరి రాజం, లక్ష్మి దంపతులకు చెందిన తడిసిన వరి ధాన్యం నిల్వను చూశారు. వారితో మాట్లాడి ధైర్యాన్ని కల్పించారు. తడిసి మొలకెత్తిన ధాన్యంతోపాటు నల్లబడిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ మాలోతు భూల, సర్పంచి పాటి దినకర్, రైబస అధ్యక్షుడు లక్ష్మిరాజం, ఎంపీటీసీ సభ్యుడు అరుణ్‌కుమార్, భారాస మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్‌నాయక్, ఏవో భూంరెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**బలవంతపు పర్యటనేనా..?**

మండలానికి ఆది నుంచి అన్నింటిలో మొండి చేయి చూపిస్తున్నారని వీర్నపల్లి మండల వాసులు అనుకుంటున్నారు. మంత్రి కేటీఆర్ సైతం మండలంలో పర్యటించేందుకు విముఖనంగా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు, జిల్లాలో ఎక్కువ శాతం పంట నష్టం మండలంలో జరిగితే మంత్రి పర్యటన షెడ్యూల్‌లో మండలం పేరు లేకపోవడంతో కొంత అసహనానికి గురయ్యారు. భారాస నాయకుల బలవంతంతోనే ఇక్కడికి వచ్చినట్లు ప్రజాప్రతినిధులు అనుకుంటున్నారు.

# పౌష్టికాహారంతోనే ఎదుగుదల



**- లోపపోషణ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - అదనపు జిల్లా కలెక్టర్ గరిమా ఆగర్వల్**

**చొప్పదండి ప్రభాతవార్త** పౌష్టికాహారంతోనే పిల్లలలో గర్భిణీ స్త్రీలలో ఎదుగుదల ఉంటుందని ప్రతి ఒక్కరూ పౌష్టికాహారన్ని తీసుకుంటేనే ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వల్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజేక్టు గంగాధర ఆద్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమానికి వారు ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు పిల్లల యొక్క బరువులు ఆహారపు ఆలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత విషయాలను వివరించారు. లోప పోషణతో బాదపడుతున్న పిల్లల వివరాలను వారి తల్లులను అడిగి తెల్సుకున్నారు. బాలమృతం యొక్క విశిష్టతను వారికి వివరించారు. మహిళలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాల గురించి హెల్త్ డైరి యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌లో గర్భిణీ బాలింతలు, కిషోర బాలికలు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఆరోగ్య విషయాలు ఉంటాయనితెలిపారు. గంగాధర ప్రాజేక్టు సిడిపిఒ కస్తూరి మాట్లాడుతూ అంగన్‌వాడిలో గర్భిణీ బాలింతలు పిల్లలకు ఇచ్చే సౌకర్యాల గురించి వివరించారు. అదనపు జిల్లా వైద్యాధికారి వినిత గర్భిణి స్త్రీలు స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆసుపత్రిలోసాదారణ ప్రసవాలు కావాలని ప్రభుత్వం ఇచ్చే కెసిఆర్ కిట్టు సౌకర్యాన్ని పొందాలనిఅన్నారు. డిపిఒ వీరబుచ్చయ్య, ఎంపిపి చిలుక రవీందర్, డిఆర్‌డిఒ శ్రీలత, మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూపరెడ్డి, సర్పంచ్ దామేర విద్యాసాగర్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి రాజమల్లయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి, పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, సిఏలు, ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు, అంగన్‌వాడిటీచర్లు పాల్గోన్నారు.

# పోలీస్ జాబ్ అంటేనే ఒత్తిడితో కూడిన ఉద్యోగం







**- తొమ్మిదేండ్లలో తెలంగాణను ప్రశాంత తెలంగాణగా తీర్చిదిద్దారు**
**- అసాంఘిక శక్తులతో పోలీసుల పోరాటం**
**- రాష్ట్రంలో మొదటి సారిగా అభయ అప్లికేషన్ రూపొందించడం అభినందనీయం**
**- జిల్లాలోని అన్ని ఆటోలకు ఈ యాప్ అనుసందానం చేయాలి**
**- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు**
**- ఘనంగా ముగిసిన జిల్లా పోలీస్ క్రీడా పోటీలు**
**- అభయ అప్లికేషన్‌ను రూపొందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**సిరిసిల్ల బ్యూరో, మే 02, ప్రభాతవార్త** పోలీస్ జాబ్ అంటేనే ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగమని వీరికి క్రీడా పోటీలు నిర్వహించడంతో నూతన ఊత్సాహం వస్తుందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో గత నాలుగు రోజుల పాటు జరిగిన క్రీడా సంబురాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలతో శారీరక, మానసిక దృడత్వమే కాకుండ ఒత్తిడి అధిగమించవచ్చన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికి సిబ్బంది క్రీడల్లో పాల్గొనడంతో కొత్త ఊత్సహం వస్తుందన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణను ప్రశాంత, భద్రతతో కూడిన తెలంగాణగా పోలీసులు తీర్చిదిద్దారని పోలీసుల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ఇలాంటి క్రీడలు సంవత్సరంకు ఒకసారి కాకుండ రెండు మూడు సార్లు నిర్వహించాలని తన వంతు సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు. దేశ సరిహద్దులో సైనికుల మాదిరిగానే దేశంలో లోపల అసాంఘిక శక్తులతో పోలీసులు అలుపెరగని పోరాటం చేస్తున్నారని మంత్రి కొనియాడారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల సంక్షేమం కోసం అభయ అనే అప్లికేషన్‌ను రూపొందించడం అభినందనీయమని కెటిఆర్ తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ఈ సేప్ ఆటో అప్లికేషన్ ఉపయోగపడుతుందని దీని రూపకల్పకకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎస్పీ అఖిల్ మహజన్‌ను మంత్రి అభినందించారు. జిల్లాలోని అన్ని ఆటోలకు ఈ యాప్ అనుసందానం చేయాలని ప్రతి ఆటోపై డ్రైవర్ పేరు. కాంటాక్ట్ నంబర్‌తో పాటు అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన పోలీస్ అధికారుల పేర్లు కాంటాక్ట్ నంబర్‌లను ప్రదర్శించాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి కెటిఆర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లో కలిసి ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పవర్‌లూం టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, రైతుబంధు సమితి జిల్లా అద్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, అదనపు ఎస్పీ చంద్రయ్య, అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, డిఎస్పీలు విశ్వప్రసాద్, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ ఫుడ్ వర్క్స్ అండ్ ఫర్నిచర్ నుంచి పోలీస్ స్టేషన్ రోడ్డులోని గణేష్ ఎంటర్ ప్రైజెస్ వరకు ఉన్న వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు, నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక సిబ్బంది పి.మహేందర్ రెడ్డి, పి.చంద్రయ్య, కె.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

























